WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epaperteluguyothidaily.in
PRGI NO TGTEL/25/A2223
TJ99 అనుక్షణం జనం కోసం NEWS

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు నపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 97009 59506

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 123 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | ఆదివారం 13 సెప్టెంబర్ 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM



## దిల్లీ డిక్లరేషన్‌ను ఆమోదించిన బ్రిక్స్ సదస్సు

బ్రిక్స్ దిల్లీ డిక్లరేషన్‌ను ప్రకటించిన ప్రధాని మోదీ

విభేదాలు పక్కనపెట్టి దిల్లీ డిక్లరేషన్‌కు ఆమోదం తెలిపిన అరబ్ దేశాలు

భారత్ ఆకాంక్షలకు రష్యా, చైనా మద్దతు

డాలర్‌కు బదులుగా సొంత కరెన్సీలతో వాణిజ్యం

# బ్రిక్స్ కూటమి ఏ దేశానికి వ్యతిరేకం కాదు



- దిల్లీలో ప్రారంభమైన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు
- అతిథులు అందరికీ స్వాగతం పలికిన ప్రధాని మోదీ
- భారతదేశ బ్రిక్స్ అధ్యక్షత అనేది ప్రజల కేంద్రంగా, మానవత్వమే మొదటి ప్రాధాన్యత అనే విధానంపై ఆధారపడి ఉంది
- స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత మా ప్రాధాన్యతలు
- వీటితోపాటు బ్రిక్స్ సహకారాన్ని సామాన్య ప్రజలతో అనుసంధానించడంపై మేము ప్రత్యేకంగా దృష్టి సారించాం

# పన్నుపై అపోహలొద్దు



- 20 శాతాన్ని సీఎం ఆమోదం మేరకు 10 శాతానికి తగ్గిస్తున్నాం
- 'క్యూర్'లో ఆస్తి పన్నుల పెంపుపై స్పష్టతనిచ్చిన మంత్రి శ్రీధర్‌బాబు
- ఈ మేరకు బిల్లుకు సవరణ ప్రతిపాదించిన స్పీకర్.. ఆమోదించిన అసెంబ్లీ
- అపెక్స్ కౌన్సిల్‌కు మేయర్లనూ ఆహ్వానించాలని కోరిన బీజేపీ, ఎంఐఎం

హైదరాబాద్

కోర్ అర్బన్ రీజియన్‌లో పన్నులపై అపోహలు వద్దని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టంచేశారు. ప్రతి ఏటా 20 శాతం ఆస్తి పన్నులు పెరుగుతాయనే విషయం వాస్తవం కాదన్నారు. పన్నులు ఎలా అంటే అలా పెంచడానికి వీల్లేదని, ప్రస్తుతం అమల్లో ఉన్న కంప్యూటేషన్ పద్ధతి ప్రకారమే పన్నులు పెరుగుతాయని, గరిష్ఠంగా 10 శాతానికి మించి పెరగవన్నారు. అది కూడా కేవలం 0.15 శాతం నివాస, 0.75 శాతం వాణిజ్య సముదాయాల మీద మాత్రమే పడుతుందని వివరించారు. శనివారం అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరపున కోర్ అర్బన్ రీజియన్ (ఇంటిగ్రేటెడ్ గవర్నెన్స్) బిల్లు--2026 (క్యూర్)ను ప్రవేశపెట్టిన శ్రీధర్‌బాబు చట్టం లక్ష్యాలను వివరించారు. క్యూర్ పరిధిలోని - మిగతా7లో




## బ్రిక్స్‌లో భారత్ దౌత్య బలం చూపించాలి

- మోదీ సర్కార్‌కు కాంగ్రెస్ కీలక సూచనలు
- గ్లోబల్ సౌత్‌లో భారత్‌పై నమ్మకం పెంచాలన్న కాంగ్రెస్ ఇరాన్ విషయంలో ఉన్న అనుమానాలకు సమాధానం ఇవ్వాలన్న హస్తం పార్టీ
- సమ్మిట్ వివరాలపై మోదీ ప్రెస్‌మీట్ పెట్టాలని డిమాండ్
- ఇరాన్ విషయంలో స్పష్టత ఇవ్వాల్సిందే!
- యుద్ధం నేపథ్యంలో బ్రిక్స్ సభ్య దేశాల మధ్య విభేదాలు కనిపిస్తున్నాయి

# అన్ని సౌకర్యాలు అందిస్తాం

## భక్తితో గణనాథుడిని పూజిద్దాం

- గణేశ్ మండప నిర్వాహకులతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- అసెంబ్లీ ఆవరణలోని శాసన మండలి కాన్ఫరెన్స్ హాల్‌లో గణేశ్ ఉత్సవ ఏర్పాట్లపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- ఈ రివ్యూకు మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు హాజరు.
- గణేశ్ ఉత్సవాల పర్యవేక్షణ, సమన్వయానికి ప్రత్యేక అధికారులను నియమించాలి
- శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జాగ్రత వహించాలి
- ఇందుకు నిర్వాహకుల నుంచి సహకారం ఉండాలి
- హైదరాబాద్ ప్రశాంతంగా ఉంటేనే పెట్టుబడులు వస్తాయి
- ఏసమస్యలున్నా పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది



హైదరాబాద్

గణేశ్ ఉత్సవాలు ముగిసే వరకు మున్సిపల్, పోలీస్ శాఖ నిరంతర పర్యవేక్షణ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అసెంబ్లీ ఆవరణలోని శాసనమండలి కాన్ఫరెన్స్ హాల్‌లో హైదరాబాద్‌లో గణేశ్ ఉత్సవ ఏర్పాట్లపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం రేవంత్ పలు కీలక సూచనలు చేశారు. గణేశ్ ఉత్సవాల పర్యవేక్షణ, సమన్వయానికి ప్రత్యేక అధికారులను నియమించాలని ఆదేశించారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జాగ్రత వహించాలని - మిగతా7లో

# మేం కొత్తగా పెట్టిందేమీ లేదు

- అయితే ఉండకూడనివి కూడా 22ఏ జాబితాలో పడ్డాయి
- అప్‌డేట్ కాని ధరణి కాపీనే మళ్లీ అప్‌లోడ్ చేయడంతోనే సమస్యలు
- తప్పు జరిగిన మాట వాస్తవం... కానీ సరిదిద్దుతున్నాం
- దొంగే పోలీస్‌ను దొంగా దొంగా అన్నట్టు బీఆర్ఎస్ వైఖరి
- ప్రజల ఆస్తులపై హక్కులకు సంపూర్ణ రక్షణ కల్పిస్తాం
- ఏడాదిన్నరలోపే భూముల సర్వే చేస్తాం
- ధరణి ఫోరెన్సిక్ ఆడిటింగ్‌లో భయంకర విషయాలు తేలాయి... అన్నీ 'సెట్'కు పంపాం



హైదరాబాద్

'రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిషేధిత 22ఏ జాబితాలో పెట్టిన భూములేవీ లేవు. మేం అధికారంలోకి వచ్చాక ఈ జాబితాను కొత్తగా తయారు చేయలేదు. 1999లో ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్‌ను రిజిస్ట్రేషన్ చేసినప్పుడు ఈ జాబితా అవసరం వచ్చింది. అప్పటి నుంచి కొనసాగుతోంది. 2009లో కోర్టు ఆదేశానుసారం ఈ జాబితా తయారు చేశారు. 2009--15 వరకు ఈ జాబితాపై హైకోర్టులో రెండువేల కేసులు పడ్డాయి. ఆ సమయంలో ఐదుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం తీర్పు ఇచ్చింది. 22ఏ జాబితా భూములను ఐదు కేటగిరీల్లో వర్గీకరించాలని చెప్పింది. కానీ, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఆ పని చేయలేదు. ఈ నేపథ్యంలో 2017--25 వరకు హైకోర్టులో 28,611 కేసులు పడ్డాయి. దీంతో 45 రోజుల్లో ఈ జాబితా - మిగతా7లో



## ఎన్నికల ప్రక్రియకు పునాది ఓటర్ల జాబితానే

- ప్రపంచంలోనే అత్యంత పారదర్శక ఎన్నికల వ్యవస్థల్లో భారత్‌ది ఒకటి
- భారత ఎన్నికల ప్రక్రియపై సీఈసీ కీలక వ్యాఖ్యలు
- రాజకీయ పార్టీలు, అభ్యర్థులు లేదా వారి ఏజెంట్లు నిరంతరం పరిశీలనలో భాగస్వాములవుతున్నారు
- యువత ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపు
- 18 ఏళ్లు పూర్తి చేసుకున్న అర్హత కలిగిన ప్రతి భారతీయ పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటం ఎన్నికల యంత్రాంగం బాధ్యత

# ఎప్పటిలోగా తొలగిస్తారో చెప్పాలి

- 22ఏ భూముల నుంచి ప్రజలకు ఎప్పుడు విముక్తి కల్పిస్తారు:హరీశ్‌రావు
- తప్పు జరిగిందని ఒప్పుకున్నారు.. క్షమాపణ చెప్పి గడువు ప్రకటించాలి
- తన కుటుంబంపై ఆరోపణలు చేసే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని నిలదీత
- 29 ఎకరాలు నావని నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా: ఎమ్మెల్యే పల్లా

హైదరాబాద్

రాష్ట్రంలో అత్యంత ప్రధానమైన 22ఏ నిషేధిత భూముల సమస్యకు ప్రభుత్వం తక్షణ పరిష్కారం చూపాలని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఆయన శనివారం రాత్రి తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ సాక్షిగా బాధితులకు పరిష్కారం లభిస్తుందని ఆశిస్తే, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఉద్దేశపూర్వకంగా సస్పెండ్ చేసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అబద్ధాల ప్రవాహం పారించారని ఆరోపించారు. తాను అడిగిన ఏ ప్రశ్నకూ మంత్రి సమాధానం చెప్పలేదన్నారు. డిసెంబర్ 3, 2025న - మిగతా7లో



# పురుషోత్తపురంలో 511 మట్టి వినాయక విగ్రహాల పంపిణీ..

పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా ఇంటింటికీ మట్టి వినాయకులు..
జనసేన మండల అధ్యక్షులు పైడి మురళీ మోహన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం.
మట్టి వినాయకుడిని పూజిద్దాం.. ప్రకృతిని పరిరక్షిద్దాం..

తెలుగు జ్యోతి న్యూస్ ఆముదాలవలస నియోజకవర్గం:





పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం గ్రామ పంచాయతీ పరిధిలో 511 మట్టి వినాయక విగ్రహాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. జనసేన పార్టీ మండల అధ్యక్షులు, పి ఏ సి ఎస్ డైరెక్టర్ ఆమదాలవలస నియోజకవర్గ నాయకులు పైడి మురళీ మోహన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడంతో పాటు, పర్యావరణహితమైన పండుగల నిర్వహణకు ప్రోత్సాహం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని కుటుంబాలకు స్వయంగా మట్టి వినాయక విగ్రహాలను అందజేస్తూ, ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన పదార్థాలతో తయారైన విగ్రహాలకు బదులుగా సహజ మట్టితో తయారు చేసిన విగ్రహాలను వినియోగించాలని సూచించారు. పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో పర్యావరణహిత కార్యక్రమం జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పర్యావరణ పరిరక్షణకు ఇస్తున్న ప్రాధాన్యతను స్ఫూర్తిగా తీసుకుని ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పైడి మురళీ మోహన్ తెలిపారు. ప్రజల్లో పర్యావరణ బాధ్యతను పెంపొందించేందుకు గ్రామస్థాయిలో ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పైడి మురళీ మోహన్ మాట్లాడుతూ.. పండుగలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మట్టి వినాయక విగ్రహాలను పూజించడం ద్వారా మన సంప్రదాయాలను గౌరవించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడవచ్చని తెలిపారు. "మన పండుగలు మన సంస్కృతికి ప్రతీకలు. పండుగల వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి. మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణలో ప్రతి కుటుంబం భాగస్వామి కావాలి" అని పిలుపునిచ్చారు. ఇంటింటికీ వెళ్లి అవగాహన.. 511 మట్టి వినాయక విగ్రహాలను గ్రామంలోని కుటుంబాలకు ఇంటింటికీ అందజేస్తూ, పర్యావరణహిత వినాయక చవితి ప్రాధాన్యతను వివరించారు. మట్టి విగ్రహాల వినియోగం, పండుగ అనంతరం నిమజ్జనం వంటి అంశాల్లో కూడా ప్రజలు పర్యావరణానికి అనుకూలమైన విధానాలను పాటించాలని సూచించారు. ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను గ్రామస్థాయిలో మరింత విస్తృతంగా చేపడతామని పైడి మురళీ మోహన్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. గ్రామస్థులకు వినాయక చవితి శుభాకాంక్షలు ఈ సందర్భంగా పురుషోత్తపురం గ్రామ ప్రజలందరికీ జనసేన పార్టీ తరఫున వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. పర్యావరణాన్ని పరిరక్షిస్తూ, భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కొండాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక విగ్రహాల ఏర్పాటుబిప్రజలకు ముఖ్య సూచనలు.

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 12 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.




కొండాపూర్ మండలంలోని గ్రామాల్లో వినాయక విగ్రహలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా పోలీస్ శాఖకు సమాచారం అందించి అనుమతి తీసుకోవాలని ఎస్ఐ సోమేశ్వరీ తెలిపారు. మండపాల ఏర్పాటుకు సంబంధించిన వివరాలను policeportal.tspolice.gov.in . వెబ్ సైట్ లో ఆన్ లైన్ లో దరఖాస్తు చేయాలని తెలిపారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా వెంటనే డయల్ 112 కు సమాచారం అందిస్తే పోలీసులు అందుబాటులో ఉంటారని ఎస్సై సోమేశ్వరి తెలిపారు. మండపం ఏర్పాటు చేసే ప్రదేశం పోలీస్ స్టేషన్ పరిధి, విగ్రహం ఎత్తు, మండపం వివరాలు, ఉత్సవ కమిటీ సభ్యుల పేర్లు, మరియు ఫోన్ నెంబర్లు తదితర వివరాలను నమోదు చేయాలి అన్నారు. అలాగే విగ్రహ ప్రతిష్టాపన తేదీ, నిమజ్జనం తేదీ, సమయం, నిమజ్జనం చేసే ప్రదేశం, నిమజ్జనానికి ఉపయోగించే వాహనం వివరాలు కూడా తప్పనిసరిగా నమోదు చేయాలి అన్నారు. మండపం నిర్వహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, మరియు వాలంటర్లు తమ పేరు, మొబైల్ నెంబర్, చిరునామా తదితర వివరాలను పూర్తిగా అందించాలి అన్నారు. కొండాపూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేసి పోలీసు శాఖకు సమాచారం అందించాలి. ఆన్లైన్లో నమోదు చేయడంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే కొండాపూర్ పోలీస్ స్టేషన్ కు సంప్రదించవచ్చు. వినాయక ఉత్సవాలను శాంతియుతంగా, సామరస్య పూర్వకంగా మరియు పోలీస్ శాఖ నిబంధనకు లోబడి నిర్వహించాలి అన్నారు. ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మండపాల ఏర్పాట్లలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలి అన్నారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా వెంటనే డయల్ 112 కు సమాచారం అందించాలి. కొండాపూర్ పోలీస్ సిబ్బంది ప్రజల భద్రత కోసం అందుబాటులో ఉంటారు అని కొండాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సోమేశ్వరి తెలియజేశారు.

# కొండాపూర్ మండలం పలు గ్రామాల్లో మిషన్ భగీరథ మంచి నీళ్లు రాక ఇబ్బందులు పడుతున్న ప్రజలు .



మాందాపూర్ గ్రామ పరిధిలో మిషన్ భగీరథ మెయిన్ పైప్ లైన్ డ్యామేజ్ కావడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వివిధ గ్రామాల ప్రజలు.
మిషన్ భగీరథ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పైప్ లైన్ మరమ్మత్తు చేయించడంలో నిర్లక్ష్యమా
జి కే ఆర్ కాంట్రాక్టర్ పైప్ లైన్ మర మత్తు చేయించడంలో నిర్లక్ష్యమా
సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లిన, నాయకులు, ప్రజా ప్రతినిధులు.
మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్ ,సంబంధిత



అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్.

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 12 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.





సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం మహమ్మదాపూర్ గ్రామ పరిధిలో మిషన్ భగిరథ మెయిన్ పైప్ లైన్ డ్యామేజ్ కావడంతో గత 5 రోజుల నుండి మిషన్ భగీరథ మంచినీళ్లు 11 గ్రామాలకు రావడం లేదు. ఆ గ్రామాలు, సిహెచ్ కోనాపూర్, ముని దేవునిపల్లి, గడి మల్కాపూర్ ,గొల్లపల్లి, గుంతపల్లి, మల్లేపల్లి, మల్కాపూర్, చర్ల గోపులారం, ఎదురుగూడెం, గ్రామాలకు మిషన్ భగీరథ మంచినీళ్లు గత 5 రోజులుగా రావడం లేదు. డీ.ప్రేమానందం రాష్ట్ర నాయకులు ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిషన్ మాజీ డైరెక్టర్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు,మిషన్ భగీరథ సంబంధిత అధికారులకు తెలియజేయడంతో వారు + ఖ = కాంట్రాక్టర్ పైప్ లైన్ మరమ్మత్తులు చేయాల్సి ఉంది అన్నారు. చర్ల గోపులారం గ్రామంలో 3,వ వార్డు,4 వ వార్డులో మిషన్ భగీరథ నీళ్ల పైన ఆధారపడి ఉన్నారు. ఆ వార్డులో ఒక బోర్ వేయించి మోటర్, పైప్ లైన్ మంజూరు చేయిస్తే సమస్య తీరుతుందని, డీ ప్రేమానందం, మరియు ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు తెలియజేశారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ త్వరలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి మాట్లాడి సమస్య పరిష్కరింప చేస్తానని హామీ ఇచ్చారు. ఈరోజు సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ దృష్టికి కొండాపూర్ మండలంలో పలు గ్రామాలలో మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని తెలియజేయడంతో వెంటనే మిషన్ భగీరథ నా జు తో మరియు సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగింది. సంబంధిత అధికారులు వారు వెంటనే స్పందించి రేపటిలో గా పైప్ లైన్ మరమ్మత్తులు చేయిస్తామని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు హామీ ఇచ్చారు.

## రామప్రభు ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ లో చేరికలు..

తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి:



శనివారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో శేరిలింగంపల్లి నియోజకవర్గము మియాపూర్ కి చెందిన అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో పలువురు నాయకులు యువత బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కుంటుపడిందని ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో చాలా అవస్థలు పడుతున్నారని.. అంతే కాకుండా కేసీఆర్ ప్రారంభించిన అనేక సంక్షేమ పథకాలకు గండి కొట్టి ప్రజల జీవన ప్రమాణాలు, స్థితిగతులు నేడు అధ్వాన్న స్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ తిరిగి కెసిఆర్ అధికారం లోకి వచ్చి ప్రజలు సుభిక్షంగా ఉంటారని ఆకాంక్షతో బిఆర్ఎస్ పార్టీలో చేరామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు సీనియర్ నాయకులు కలిదిండి రోజా, గంగాధర్, అట్టేపల్లి పురుషోత్తం, అట్టేపల్లి శ్రీరాములు, అట్టేపల్లి దయాకర్,ఎస్ ఆర్ బాబ్జీ, కృష్ణ, వీర రమేష్, తంగెళ్ల శ్రీనివాస్, యెడ్ల హరినాథ్, నాగిశెట్టి వినీత్, అట్టేపల్లి ప్రశాంత్, అడప అజయ్, శ్రీనివాస్ గౌడ్, అడప యాక య్య, హనీఫ్, ఎం. గంగాధర్, ఎ. దేవేందర్, ఎం.సాయి కుమార్ గౌడ్, కె. శ్రీను, కె.రాజు, టి. ప్రదీప్, సత్తి, చిన్న, నవీన్, తరుణ్, గన్నీ, పండు తదితరులు పాల్గొన్నారు.

# మధు యాష్కీ నాయకత్వంలో ఏఐపీసీకి నూతన ఉత్తేజం..

తెలుగు జ్యోతి సెప్టెంబర్ 12 హైదరాబాద్ :

తెలంగాణలో మూడు కీలక సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల నియామకాలు నిపుణులను ఏకతాటిపైకి తేవడమే మా లక్ష్యం: శశాంక్ పసుపులేటిహైదరాబాద్: మధు యాష్కీ గౌడ్ సమర్థవంతంగా బాధ్యతలు స్వీకరించడంతో అఖిల భారత వృత్తి నిపుణుల కాంగ్రెస్ (ఏఐపీసీ) నూతన దశలో మరింత బలోపేతం అవుతోందని ఏఐపీసీ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల తెలంగాణ రాష్ట్ర అధిపతి శశాంక్ పసుపులేటి తెలిపారు.

వృత్తి నిపుణులను ప్రజా జీవితంతో అనుసంధానం చేయడంలోనే ఏఐపీసీ ప్రత్యేక విభాగాల బలం ఉందని పేర్కొంటూ, నూతన అధ్యక్షులు మధు యాష్కీ గారికి శశాంక్ అభినందనలు తెలిపారు. "ఈ రోజు నుంచి మధు యాష్కీ గౌడ్ వరకు ఏఐపీసీకి బలమైన మేధో నాయకత్వ వారసత్వం ఉంది. మధు యాష్కీ గారి రాజకీయ, పార్లమెంటరీ అనుభవం ఏఐపీసీకి కొత్త ఊపునివ్వడంతో పాటు మరింత మంది వృత్తి నిపుణులను ప్రజా, విధానపరమైన భాగస్వాములుగా చేయగలదనే నమ్మకం ఉంది," అని శశాంక్ తెలిపారు. "భారతదేశానికి అపారమైన మేధో సంపద ఉంది. వృత్తి నిపుణులు, పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తల జ్ఞానం, అనుభవం ఒక జాతీయ లక్ష్యం కోసం ఏకమైతే ప్రపంచ అగ్ర ఆర్థిక వ్యవస్థలతో పోటీపడే శక్తి భారత్ కు ఉంది. వృత్తి నైపుణ్యానికి, ప్రజా విధానాలకు మధ్య ఏఐపీసీ ఒక బలమైన వారధిగా నిలవగలదు," అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల జిల్లా నాయకత్వ బలోపేతం ఏఐపీసీ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల జాతీయ అధిపతి సుధాకర్ ముందంవేల నాయకత్వంలో, ఏఐపీసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. గిల్లెల ఆదిత్య రెడ్డి మార్గదర్శకత్వంలో, శశాంక్ పసుపులేటి సమన్వయంతో తెలంగాణలో ముగ్గురు కొత్త జిల్లా అధిపతులను నియమించారు. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా అధిపతి లవారి సుమన్ మాట్లాడుతూ, "సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, అంకుర సంస్థలు, యువ పారిశ్రామికవేత్తలను ఏఐపీసీ వేదికతో అనుసంధానించి, వారి సమస్యలకు బలమైన వేదిక కల్పించడమే నా ప్రధాన లక్ష్యం," అన్నారు. సిరిసిల్ల జిల్లా అధిపతి మాచ బ్రహ్మానందం మాట్లాడుతూ, "స్థానిక పరిశ్రమలు, పారిశ్రామికవేత్తల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటిని ఆచరణాత్మక ప్రతిపాదనలుగా నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడంపై దృష్టి పెడతాం," అన్నారు. ఖమ్మం జిల్లా అధిపతి దూలం వెంకటేశ్వరరావు నాయక్ మాట్లాడుతూ, "గ్రామీణ, క్షేత్రస్థాయి పారిశ్రామికవేత్తలకు చేరువై ఆర్థిక సహాయం, ప్రభుత్వ పథకాలు, మార్కెట్ అవకాశాలపై అవగాహన పెంచేందుకు పనిచేస్తాం," అన్నారు. నూతన జిల్లా అధిపతులను అభినందిస్తూ ఏఐపీసీ తెలంగాణ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఉప అధిపతి అబ్దుల్లా బక్షీన్, "బలమైన సంస్థకు క్షేత్రస్థాయి అనుసంధానమే పునాది. పరిశ్రమల వాస్తవ సమస్యలు సరైన వేదికలకు చేరేలా జిల్లా నాయకత్వంతో సమన్వయంగా పనిచేస్తాం," అన్నారు.

తెలంగాణ ఏఐపీసీ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల విభాగం ప్రధానంగా రుణ సదుపాయాలు, నైపుణ్యాభివృద్ధి, మార్కెట్ అనుసంధానం, ప్రభుత్వ పథకాలు, సాంకేతిక మార్పు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవకాశాలు వంటి అంశాలపై దృష్టి సారించనుంది. "ఇవి కేవలం నియామకాలు కాదు - కార్యాచరణ. క్షేత్రస్థాయిలో బలమైన పరిశ్రమల అనుసంధానాన్ని నిర్మించడం, వృత్తి నిపుణులను ఒక వేదికపైకి తీసుకురావడం,




వారి ఆలోచనలు, సమస్యలకు విధానపరమైన చర్చల్లో స్థానం కల్పించడమే మా లక్ష్యం," అని శశాంక్ పసుపులేటి స్పష్టం చేశారు. మధు యాష్కీ గౌడ్ నాయకత్వంలో తెలంగాణలో ఏఐపీసీ వృత్తి నిపుణుల అనుసంధానాన్ని మరింత విస్తరించడంతో పాటు పారిశ్రామికవేత్తలు, మేధావులు, వివిధ రంగాల నిపుణులతో అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలంగాణ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల బృందం తెలిపింది.



# మహిళల భద్రతే ప్రధాన లక్ష్యం.. శక్తి టీం విస్తృత అవగాహన..

**మెట్టెక్కివలస హాట్కో కాలనీలో మహిళలు, గ్రామస్థులకు అవగాహన కార్యక్రమం..**

**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం :**

మహిళలు, చిన్నారుల భద్రతతో పాటు సైబర్ నేరాల నియంత్రణపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఆమదాలవలస శక్తి టీం--2 ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమదాలవలస మండలం మెట్టెక్కివలస హాట్కో కాలనీలో శక్తి టీం--2 ఇంచార్జ్ హెచ్‌సీ తమ్మినేని అమ్మాజీ, లక్ష్మణరావులు మహిళలు, గ్రామస్థులకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం, దాని ద్వారా అందుబాటులో ఉన్న సేవలను వినియోగించుకోవడం గురించి వివరించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలను ముందుగానే గుర్తించడం, అప్రమత్తంగా ఉండటం, సమస్య ఎదురైనప్పుడు సంబంధిత అధికారులను సంప్రదించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

**సోషల్ మీడియాలో అప్రమత్తత అవసరం**

ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో వాట్సాప్‌లో డీపీ పెట్టుకోవడం, ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చేయడం, తెలియని వ్యక్తులతో ఫొటోలు దిగడం వంటి విషయాల్లో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వ్యక్తిగత ఫొటోలు ఇతరుల చేతికి వెళ్లినప్పుడు వాటిని దుర్వినియోగం చేసే అవకాశం ఉందని, ఫొటోలను మార్ఫింగ్ చేసి వేధింపులకు లేదా బ్లాక్‌మెయిల్‌కు పాల్పడే పరిస్థితులు ఏర్పడవచ్చని వివరించారు. అందువల్ల అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత సమాచారాన్ని, ఫొటోలను పంచుకోకూడదని సూచించారు.

**అత్యవసర నంబర్లపై అవగాహన**

ప్రజలకు అత్యవసర సమయంలో ఉపయోగపడే 100/112, 1098, 181, 1930, 1091, 1096, 101, 1073 వంటి హెల్ప్‌లైన్ నంబర్ల గురించి వివరించారు. అవసరమైన సందర్భాల్లో భయపడకుండా సంబంధిత సేవలను సంప్రదించాలని సూచించారు.

**ఓటీపీ .. బ్యాంక్ కాల్స్‌పై జాగ్రత్త**

ఫేక్ ఫోన్ కాల్స్, బ్యాంకుల పేరుతో వచ్చే అనుమానాస్పద కాల్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఓటీపీ , పిన్ , పాస్‌వర్డ్, బ్యాంకు ఖాతా వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని స్పష్టం చేశారు. బ్యాంకు సిబ్బంది పేరుతో ఎవరైనా ఫోన్ చేసినా వ్యక్తిగత ఆర్థిక సమాచారాన్ని వెల్లడించకూడదని సూచించారు.

**సైబర్ నేరాలు, ఏటీఎం మోసాలపై హెచ్చరిక**

సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, ఏటీఎం మోసాలపై కూడా గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, ఫోన్ కాల్స్‌కు స్పందించకుండా జాగ్రత్త వహించాలని, ఏదైనా మోసం జరిగినట్లు అనుమానం కలిగితే వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు.

**డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి**

యువత డ్రగ్స్‌కు ఆకర్షితులు కాకుండా అప్రమత్తంగా ఉండాలని, మాదకద్రవ్యాల వల్ల వ్యక్తిగత జీవితంతో పాటు కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని యువతకు సూచించారు. మహిళలకు సెల్ఫ్ డిఫెన్స్‌పై



సూచనలు మహిళలు తమ భద్రత కోసం ప్రాథమిక సెల్ఫ్ డిఫెన్స్ పద్ధతులు తెలుసుకోవాలని సూచించారు. అనుకోని పరిస్థితులు ఎదురైనప్పుడు ధైర్యంగా వ్యవహరించడం, వెంటనే సహాయం కోరడం, చుట్టుపక్కల వారి సహకారం తీసుకోవడం వంటి అంశాలను వివరించారు.

**శక్తి యాప్‌లో నైట్ షెల్టర్.. సోస్ సేవలపై ప్రత్యేక అవగాహన**

శక్తి యాప్‌లో అందుబాటులో ఉన్న నైట్ షెల్టర్ సదుపాయాన్ని అవసరమైన మహిళలు వినియోగించుకోవచ్చని తెలిపారు. అలాగే ఆటోలో ప్రయాణిస్తున్న సమయంలో డ్రైవర్ ప్రవర్తన అనుమానాస్పదంగా అనిపిస్తే అప్రమత్తంగా ఉండాలని, అవసరమైనప్పుడు సూూ సదుపాయాన్ని వినియోగించుకుని సహాయం పొందే విధానం గురించి వివరించారు. "అప్రమత్తతే రక్షణ.. అవగాహనే ఆయుధం" అనే సందేశంతో మహిళలు, చిన్నారులు, యువత సురక్షితంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని శక్తి టీం సూచించింది. కార్యక్రమంలో మహిళలు, గ్రామస్థులు పాల్గొని పోలీసుల సూచనలను తెలుసుకున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి సహకారం.. బండి రమేష్ చొరవతో రూ.3.32 లక్షల సీఎంఆర్ఎఫ్ సాయం

**కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 12 (తెలుగు జ్యోతి) :**

అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్సకు అయ్యే ఖర్చులను భరించలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలువురు నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక భరోసా లభించింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సహకారం, కాంగ్రెస్ పార్టీ నాయకుడు బండి రమేష్ చొరవతో బోయినపల్లి సర్కిల్ పరిధికి చెందిన ఆరుగురు లబ్ధిదారులకు మొత్తం రూ. 3,32,500 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు మంజూరయ్యాయి. వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ బోయినపల్లి సర్కిల్ పరిధికి చెందిన పలువురు బాధితులు కూకట్‌పల్లిలోని హేమదుర్గ భవన్‌లో ఉన్న బండి రమేష్ కార్యాలయాన్ని సంప్రదించారు. వారి పరిస్థితిని అర్థం చేసుకున్న బండి రమేష్, లబ్ధిదారుల విజ్ఞప్తిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందేలా చొరవ తీసుకున్నారు.





**ఆరుగురు లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో, బండి రమేష్ కృషి ఫలితంగా మంజూరైన చెక్కులను శనివారం హేమదుర్గ భవన్‌లోని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బండి రమేష్ లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారుల వివరాల ప్రకారం పొట్టేటి గౌతమి, కేర్ ఆఫ్ పొట్టేటి రవీందర్ రూ. 60,000 గౌసియా బేగం, కుమార్తె మొహమ్మద్ దస్తగిరి రూ. 50,000తమ్మిరి కృష్ణవేణి, కేర్ ఆఫ్ రామాచారి రూ. 60,000 దేవుళ్ల నీలం రాజు, కుమారుడు దేవుళ్ల ప్రకాష్ రూ. 60,000కడిపప్పుల్ ఫ్రాన్సిస్, కుమారుడు వెంకట రత్నం రూ. 42,500 మండల చంద్రకళ, కేర్ ఆఫ్ రామిరెడ్డి రూ. 60,000



కష్టకాలంలో సీఎంఆర్ఎఫ్ అండ ప్రభుత్వ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం అందడం పట్ల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. తమ విజ్ఞప్తిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన బండి రమేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో ప్రభుత్వం అండగా నిలవడం తమకు ఎంతో ధైర్యాన్నిచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, నాగార్జున, శివ చౌదరి, నలినీ కాంత్, వరుణ్, జహంగీర్, సజ్జన్, సంధ్య, జోజమ్మ, కల్పన, రజిని, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# సేవా సంకల్ప్ అభియాన్ జిల్లా కార్యశాలలో బీజేపీ నాయకుల పాల్గొనడం









సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సేవా సంకల్ప్ అభియాన్ జిల్లా కార్యశాలలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావుతో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్ రావు దేశ్‌పాండే పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమాల నిర్వహణ, ప్రజలకు చేరువగా సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడం, పార్టీ శ్రేణుల భాగస్వామ్యంపై కార్యశాలలో చర్చించారు. జిల్లాలో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# మట్టితో గణనాథుడు.. పర్యావరణానికి మేలు!

**ఐదు వేల పర్యావరణహిత విగ్రహాల పంపిణీ**

**తెలుగు జ్యోతి న్యూస్**

**హైదరాబాద్: సెప్టెంబర్ 12**

వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు యునైటెడ్ హెల్పింగ్ హ్యాండ్స్ 369 ఆధ్వర్యంలో ఐదు వేల పర్యావరణహిత మట్టి గణేశ విగ్రహాలను పంపిణీ చేశారు. సంస్థ వ్యవస్థాపకుడు ఎస్.ఎల్. రాజేష్, డైరెక్టర్ సునీత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారులు, పాఠశాలల విద్యార్థులు, స్థానిక ప్రజలకు మట్టి విగ్రహాలను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అల్వాల్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ భోగేశ్వరరావు, మహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా సహజసిద్ధమైన మట్టి విగ్రహాలను వినియోగించాలని ప్రజలకు సూచించారు. భక్తితో వినాయక చవితిని నిర్వహిస్తూనే పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. చిన్నారుల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. 'గ్రీన్ గణేష్--పర్యావరణహిత వినాయక చవితి' సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పర్యావరణహిత మట్టి విగ్రహాలు పంపిణీ చేపట్టిన యునైటెడ్ హెల్పింగ్ హ్యాండ్స్ 369 నిర్వాహకులు, సభ్యులను అభినందించారు.









# గణేష్ మండపాలకు ఆన్లైన్ అనుమతి తప్పనిసరి..

**అనుమతి లేకుండా మండపాల ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు...**

**నిమజ్జన ఊరేగింపులో డీజేలు, బాణసంచాకు నో పర్మిషన్...**

**మద్యం మత్తులో అల్లర్లు గొడవలు చేస్తే క్రిమినల్ కేసులే...**

**ఈ నిబంధనలు ఉల్లంఘిస్తే నిర్వాహకులే పూర్తి బాధ్యత వహించాలి.....**

**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:**





జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు గణేష్ ఉత్సవాలు నిర్వహించే నిర్వాహకులు ముందస్తుగా మండపాలకు పోలీస్ అనుమతి తప్పనిసరి చేసుకోవాలని ఆమదాలవలస ఎస్ఐ బాలరాజు తెలిపారు. ఎస్సై బాలరాజు మాట్లాడుతూగణేష్ ఉత్సవాల పేరుతో ఇళ్ల యాజమానులు, దుకాణదారులు, వ్యాపార సంస్థల నుంచి బలవంతంగా చందాలు లేదా విరాళాలు వసూలు చేయరాదు. ఎవరిని బెదిరించి లేదా ఒత్తిడి చేసి డబ్బులు తీసుకోకూడదు. మండపాల వద్ద జూదం, మద్యం సేవించడం, గొడవలు, అల్లర్లు, ఇతర చట్ట విరుద్ధ కార్యకలాపాలను చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అలాగే నిమజ్జనానికి ముందస్తు సమాచారం స్టేషన్ కి ఇవ్వాలని నిమజ్జనం తేదీ ఊరేగింపు మార్గము నిమజ్జనం ప్రదేశం పాల్గొని వారి సంఖ్య వినియోగించే వాహనాల వివరాలను ముందుగానే సంబంధించి పోలీస్ స్టేషన్ అందచేయాలి. ట్రాఫిక్ నియంత్రణ బందోబస్తు జన నమూనా నియంత్రణలో పోలీసులకు నిర్వహకులు పూర్తిగా సహకరించాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఏదైనా జరిగితే నిర్వాహకులేదే పూర్తిగా బాధ్యత అనుమతీలో విధించిన అన్ని నిబంధనలను పాటించే బాధ్యత నిర్వాహకుల కమిటీ సభ్యులదేనని పోలీస్ అధికారులు స్పష్టం చేశారు. భద్రతా కారణాల దృష్ట్యా మండపాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి. మండపాల కమిటీ సభ్యుల వివరాలను పోలీసులకు అందించాలి. మట్టి గణపతులనే పూజించి, పర్యావరణాన్ని కాపాడాలనిపిలుపునిచ్చారు. ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా వేడుకలు నిర్వహించాలి అని అన్నారు. రహదారులపై ప్రయాణికులకు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలని, తెలిపారు. శాంతిభద్రతలకు, ట్రాఫిక్‌కు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై వ్యాఖ్యలను ఖండించిన గజ్జెల కాంతం





**బీఆర్ఎస్ నేతల వైఖరిపై తీవ్ర ఆగ్రహం**

**తెలుగు జ్యోతి ూవజ్ 12 హైదరాబాద్:**

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకుడు గజ్జెల కాంతం తీవ్రంగా ఖండించారు. స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా గజ్జెల కాంతం మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన శాసనసభ స్పీకర్ పదవికి గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ పార్టీపై ఉందన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, ఇలాంటి వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు తదితర నేతలు స్పీకర్‌పై తమ పార్టీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై స్పందించాలని గజ్జెల కాంతం డిమాండ్ చేశారు. రాజకీయ విమర్శలకు ఒక పరిమితి ఉండాలని, వ్యక్తిగతంగా లేదా రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వారిని కించపరిచే విధంగా మాట్లాడటం తగదని అన్నారు. తాతా మధు చేసిన వ్యాఖ్యలు బాధ్యతారహితంగా ఉన్నాయని ఆయన విమర్శించారు. స్పీకర్‌పై చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో పాలన కొనసాగిస్తోందని, రాజ్యాంగబద్ధ సంస్థల గౌరవాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులు తమ పార్టీ నాయకులకు నియంత్రణ సూచనలు ఇవ్వాలని, లేనిపక్షంలో ప్రజల్లో బీఆర్ఎస్ పార్టీపై మరింత వ్యతిరేకత పెరుగుతుందని గజ్జెల కాంతం హెచ్చరించారు. స్పీకర్ పదవిని అవమానించే వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని అన్నారు.
మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న భార్యాభర్తల అరెస్ట్

**షాద్ నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 12 (తెలుగు జ్యోతి):**

కోతూర్ పరిధిలో గంజాయి కలిపిన చాక్లెట్లు విక్రయిస్తున్న భార్యాభర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. శు క్రవారం మధ్యాహ్నం అందిన సమాచారం మేరకు టాడీ షాప్ సమీపంలో తనిఖీలు నిర్వహించగా ఇద్దరు అనుమానాస్పదంగా కనిపించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా గంజాయి కలిగిన చాక్లెట్లను విక్రయిస్తున్నట్లు వెల్లడైంది. బీహార్ నుంచి చాక్లెట్లను తీసుకొచ్చి కోతూర్‌లోని వలస కార్మికులకు విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. వారి వద్ద నుంచి 78 గంజాయి చాక్లెట్లు, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గోపాలకృష్ణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

**డీజేలు వద్దు.. భజనలు ముద్దు: నందిగామ ఇన్‌స్పెక్టర్ వీరబాబు**

**షాద్ నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 12 (తెలుగు జ్యోతి):**




గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని నందిగామ పోలీస్ ఇన్‌స్పెక్టర్ వీరబాబు అన్నారు. ఉత్సవాల పేరుతో డీజేలు ఏర్పాటు చేసి ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దని, "డీజేలు వద్దు.. భజనలు ముద్దు" అనే విధానంతో భక్తి, సంప్రదాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. శనివారం నందిగామ మండల కేంద్రంలో నందిగామ పోలీసుల ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, రాజకీయ నాయకులు, గణేష్ మండపాల నిర్వాహకులు, ఆర్గనైజర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ వీరబాబు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ప్రజలందరినీ ఒకచోట చేర్చి ఐక్యతను పెంపొందించేలా నిర్వహించుకోవాలని అన్నారు. 1893లో బాలగంగాధర్ తిలక్ మహారాష్ట్రలోని పూణేలో వినాయక ఉత్సవాలను ప్రారంభించారని, ప్రస్తుతం దేశవ్యాప్తంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలను నిర్వహిస్తున్నారని తెలిపారు.

ఉత్సవాల అసలు ఉద్దేశాన్ని పక్కదారి పట్టించకుండా భక్తి, సంప్రదాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఊరేగింపుల్లో డీజేలు, అధిక శబ్దంతో ఇతరులకు ఇబ్బందులు కలిగించే కార్యక్రమాలకు దూరంగా ఉండాలని స్పష్టం చేశారు.

**ఆన్‌లైన్ నమోదు తప్పనిసరి**

ప్రతి గణేష్ మండపం నిర్వాహకుడు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుని, మండపానికి సంబంధించిన పూర్తి వివరాలను పోలీస్ శాఖకు తెలియజేయాలని ఇన్‌స్పెక్టర్ సూచించారు. మండపాల వద్ద విద్యుత్ షార్ట్‌సర్క్యూట్, అగ్నిప్రమాదాలు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీసులకు నిర్వాహకులు సహకరించాలని కోరారు. సమావేశంలో సబ్‌ఇన్‌స్పెక్టర్లు దేవరాజ్, సుశీల, ఎంపీవో చక్రధర్ గౌడ్, ఆర్ఐ రాంచందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేపల్లి కుమార్ గౌడ్, సర్పంచులు కొమ్ము కృష్ణ, గొర్లపల్లి అశోక్, మంకాల శ్రీశైలం, చిందం పాండు, గబ్రు చోహాన్, గడ్డల మంజుల యాదగిరి, కొడిచర్ల రాజేశ్వరి శ్రీనివాస్, జెట్ట లావణ్య రమేష్, పద్మమ్మ కృష్ణయ్య, సులోచన గణేష్ గౌడ్, ఉప సర్పంచులు సారా వెంకటేష్ గౌడ్, రవీందర్ నాయక్, జింకల బస్వరాజ్, వార్డు సభ్యులు, గణేష్ ఉత్సవాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# జగ్గారెడ్డిని కలిస్తే సమస్య తీరుతుందని నమ్మకంతో పది రోజులు కష్టపడి త్రేడ్ ఆర్ట్ చిత్రపటాన్ని వేసిన విద్యార్థిని భవాని.

**తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 12 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.**





సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి టౌన్, తన తల్లిదండ్రులకు చెందిన రెండున్నర ఎకరాల భూమి సమస్య రెవెన్యూ అధికారుల వద్ద ఉందని, అది పూర్తయితే ఆగిపోయిన తన చార్టెడ్ అకౌంట్ చదువు కొనసాగిస్తానని జగ్గారెడ్డికి వివరించిన శివాని.

**టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డికి చిత్రపటాన్ని బహూకరించిన భవాని.**

జగ్గారెడ్డికి చిత్ర పటాన్ని బహూకరించిన భవాని సంగారెడ్డి కలెక్టర్ ప్రతీక్ జైన్ ను కలిసి మీ సమస్యను పరిష్కరిస్తానన్నా జగ్గారెడ్డి. చదువుకోవాలనే తపనకు ఆర్థిక ఇబ్బందులు అడ్డొచ్చాయి. కుటుంబానికి ఉన్న రెండున్నర ఎకరాల భూమి సమస్యల్లో చిక్కుకోవడంతో చదువు కొనసాగించాలా? ఆపేయాలా? అన్న సందిగ్ధంలో పడింది రాయికోడు మండలం కప్పాడు గ్రామానికి చెందిన భవాని. అయితే సమస్యను పరిష్కరించుకొని తన చదువును కొనసాగించాలనే పట్టుదలతో ముందడుగు వేసిన ఆమె కథలో కల కూడా ఒక భాగమైంది. కప్పాడు గ్రామానికి చెందిన భవాని మోడల్ స్కూల్లో చదువుకుంది. ప్రస్తుతం అసోసియేటెడ్ చార్టెడ్ సర్టిఫైడ్ అకౌంటెంట్ (ఏ జ జ ఏూ) కోర్సు చదువుతుంది. ఇప్పటికే ఫస్ట్ లెవెల్ పూర్తి చేసింది. అయితే కుటుంబ ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోవడంతో గత ఆరు నెలలుగా చదువుకు దూరంగా స్వగ్రామంలోనే ఉంటుంది. భవాని కుటుంబానికి రెండున్నర ఎకరాల భూమి ఉంది. ముగ్గురు ఆడపిల్లలు ఉన్న కుటుంబంలో ఒకవైపు బీటెక్ పూర్తి చేసిన అక్క భవాని వివాహం, మరోవైపు తన చదువు కొనసాగించడం కోసం ఆ భూమే ప్రధాన ఆధారం. అయితే ఆ భూమి కథ 12 సంవత్సరాలుగా వివాదంలో ఉండడంతో విక్రయించలేని పరిస్థితి ఏర్పడింది. సమస్య రెవెన్యూ అధికారుల వద్ద పెండింగ్ లో ఉండడంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటుంది.

**చదువు ఆపేయాలని తండ్రి సూచించిన..**

ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఇక చదువు మానేయాలని తండ్రి భవానికి సూచించారు. కానీ చదువును మధ్యలోనే ఆపేయడం ఆమెకు ఇష్టం లేదు. భూ సమస్య పరిష్కారమైతే వచ్చిన డబ్బుతో తన చదువును కొనసాగించవచ్చని భావించింది. తన సమస్యకు పరిష్కారం మార్గం చూపగలరని భావించి జగ్గారెడ్డిని కలవాలని నిర్ణయించుకుంది. జగ్గారెడ్డిని కలిసినప్పుడు తన వంతుగా ఏదైనా బహుమతి ఇవ్వాలని అనుకుంది. చిన్నప్పటినుండే ఆర్ట్ పై అసకి ఉన్న భవాని, ఏదైనా ప్రత్యేకమైన కలను నేర్చుకొని స్వయంగా బహుమతి తయారు చేయాలని నిర్ణయించుకుంది. ఇందుకోసం ఇంటర్నెట్ ద్వారా ఫీజు చెల్లించి త్రేడ్ ఆర్ట్ (దారాలతో చిత్రం) తయారీని నేర్చుకుంది.

**పది రోజుల పాటు శ్రమించి...**

త్రైడ్ ఆర్ట్ నేర్చుకున్న అనంతరం ఏకంగా 10 రోజులపాటు శ్రమించి జగ్గారెడ్డి చిత్రపటాన్ని రూపొందించింది. చిత్రం సిద్ధమైంది కానీ దాన్ని జగ్గారెడ్డికి ఎలా అందించాలని మరో ప్రశ్నగా మారింది. చివరకు తన గ్రామానికి చెందిన పరిచయస్తుల ద్వారా సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చర్యాల ఆంజనేయులు, చిన్నాపూర్ ప్రకాష్, పాస్టర్ మోజెస్ లను సంప్రదించింది. వారి సహకారంతో శనివారం తల్లిదండ్రులతో కలిసి జగ్గారెడ్డిని కలిసే అవకాశం లభించింది. తాను పది రోజులపాటు కష్టపడి రూపొందించిన త్రెడ్ ఆర్ట్ చిత్రపటాన్ని జగ్గారెడ్డికి అందించింది.

**చిత్రం వెనుక ఉన్న అసలు కథ తెలుసుకున్న జగ్గారెడ్డి..**

భవాని అందించిన చిత్రపటాన్ని స్వీకరించిన జగ్గారెడ్డి, ఆమెతో ఆప్యాయంగా మాట్లాడి ఆర్ట్ ఎలా నేర్చుకుంది, ప్రస్తుతం ఏం చదువుతుంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తన కుటుంబ పరిస్థితిని శివాని వివరించింది. తల్లిదండ్రులకు ఉన్న రెండున్నర ఎకరాల భూమి వివాదంలో ఉందని రెవెన్యూ అధికారుల వద్ద సమస్య పెండింగ్ లో ఉందని తెలిపింది. ఆ భూమి సమస్య పరిష్కారమైతే తాను తిరిగి చదువును కొనసాగించి తన లక్ష్యాన్ని చేరుకుంటానని జగ్గారెడ్డికి వివరించింది. భవాని పరిస్థితిని తెలుసుకున్న జగ్గారెడ్డి స్పందిస్తూ, భూమి సమస్యపై కలెక్టర్ తో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చదువు మధ్యలో ఆగిపోకుండా ముందుకు సాగాలని భవాని ని ప్రోత్సహించారు.

**ఒక చిటపటం ఇచ్చేందుకు వచ్చిన భవాని**

తన జీవితానికి దారి చూపించే భరోసాతో తిరిగి వెళ్ళింది. ఆమె చేతితో లోని రైడ్ ఆర్ట్ ఒక బహుమతి కావచ్చు కానీ దాని వెనుక ఉన్న చదువుకోవాలని తపన, కుటుంబాన్ని నిలబెట్టాలని బాధ్యత సమస్యను పరిష్కరించుకోవాలని పట్టుదల ఈ కలయికను ప్రత్యేకంగా నిలిపాయి.

# ఎన్నికల ప్రక్రియకు పునాది ఓటర్ల జాబితానే

భారత ఎన్నిక వ్యవస్థపై చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో ఎన్నికల ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరుగుతోందని అన్నారు. ఓటర్ల జాబితాల తయారీ నుంచి ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశలోనూ ధ్రువీకరణ జరుగుతోందని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు లేదా వారి ఏజెంట్లు నిరంతరం పరిశీలనలో భాగస్వాములవుతున్నారని, అందుకే ప్రపంచంలోనే అత్యంత పారదర్శక ఎన్నికల ప్రక్రియల్లో భారత్‌ది ఒకటని పేర్కొన్నారు. గుజరాత్ యూనివర్సిటీలోని అటల్ కలాం హాల్‌లో శుక్రవారం నిర్వహించిన బూత్ లెవల్ ఆఫీసర్లతో పరస్పర సమావేశం కార్యక్రమంలో సీఈసీ ఈ వ్యాఖ్యలు చేశారు.

ఎన్నికల ప్రక్రియకు పునాది ఓటర్ల జాబితానేనని జ్ఞానేశ్ కుమార్ అన్నారు. రాజకీయ పార్టీలు, వారి బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) భాగస్వామ్యంతో ఓటర్ల జాబితాలను నిరంతరం పరిశీలిస్తున్నట్లు తెలిపారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) తమ పరిధిలోని ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారని అన్నారు. లేని వారు, వేరే ప్రాంతానికి తరలిపోయిన వారు మరణించిన వారు, డూప్లికేట్ నమోదులు, విదేశీయుల పేర్లు వంటి అంశాలను గుర్తించాల్సి ఉంటుందని వివరించారు. అదే సమయంలో అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. 18 ఏళ్లు పూర్తి చేసుకున్న అర్హత కలిగిన ప్రతి భారతీయ పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటం ఎన్నికల యంత్రాంగం బాధ్యత అని పేర్కొన్నారు. యువతకు ఓటు హక్కు లభించిన వెంటనే వారి పేర్లను నమోదు చేసే ప్రక్రియపై బీఎల్ఓలు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. బీఎల్ఓలు తమ ప్రాంతాల్లోని ఓటర్ల ఇళ్లకు వెళ్లి నేరుగా వివరాలను సేకరించి, అవసరమైన సమాచారాన్ని ధ్రువీకరిస్తున్నారని తెలిపారు. తగిన పత్రాల సమర్పణ, వివరాల మ్యాపింగ్, అవసరమైన చోట విచారణ వంటి ప్రక్రియల ద్వారా ఓటర్ల జాబితాల కచ్చితత్వాన్ని పెంచుతున్నట్లు వివరించారు.

**ఈవీఎం, వీవీప్యాట్‌లపైనా ధ్రువీకరణ**

పోలింగ్ ప్రక్రియలో పారదర్శకతను ఈవీఎం, వీవీప్యాట్ తనిఖీలు కీలకమని జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. పోలింగ్ ప్రారంభానికి ముందు అభ్యర్థుల పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్? పోలింగ్ నిర్వహించి యంత్రాల పనితీరును పరిశీలిస్తారని చెప్పారు. పోలింగ్ పూర్తైన తర్వాత ఈవీఎంల్లో నమోదైన ఫలితాలకు సంబంధించిన ప్రక్రియను కూడా అభ్యర్థుల ప్రతినిధుల సమక్షంలోనే పూర్తి చేస్తారని వివరించారు అవసరమైన పత్రాలపై వారి సమక్షంలో సంతకాలు తీసుకుంటారని తెలిపారు. ఓట్ల లెక్కింపు సమయంలోనూ పలు దశల్లో ధ్రువీకరణ ఉంటుందని సీఈసీ వెల్లడించారు. ఈవీఎంలలో నమోదైన ఓట్ల సంఖ్యను ఫామ్-17సీలో పేర్కొన్న ఓట్ల వివరాలతో అభ్యర్థుల కౌంటింగ్ ఏజెంట్ల సమక్షంలో సరిపోల్చుతారని చెప్పారు. ఎన్నికల ప్రక్రియలోని ప్రతి దశలో అభ్యర్థులు, వారి ప్రతినిధులకు పరిశీలించే అవకాశం ఉండటం వల్లే వ్యవస్థ పారదర్శకంగా కొనసాగుతోందని వివరించారు.

**ఓటర్ల జాబితాల స్వచ్ఛతకు ప్రత్యేక చర్యలు**

ఓటర్ల జాబితాల స్వచ్ఛత, కచ్చితత్వాన్ని కాపాడేందుకు ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను చేపడుతోందని జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. ఈ ప్రక్రియలో బీఎల్ఓల పాత్ర అత్యంత కీలకమని చెప్పారు. బీఎల్ఓలు తమకు సమయం దొరికినప్పుడల్లా సంబంధిత ప్రాంతంలోని ఓటర్ల జాబితాను పరిశీలించాలని సూచించారు. అర్హులైన యువ ఓటర్ల పేర్లను చేర్చేందుకు అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. దేశ ప్రజాస్వామ్యానికి ఇది అందించగల గొప్ప సేవల్లో ఒకటని అన్నారు.

## తెల్లవారుజామునే మద్యం మత్తు.. కిరాణా ముసుగులో బెల్ట్ దందా!

**అమీన్ పూర్ నుంచి బీరంగూడ, బొల్లారం వరకు**

**యథేచ్ఛ విక్రయాల ఆరోపణలు.. ఎక్సైజ్ తనిఖీలు ఎక్కడ**

**అమీన్ పూర్, సెప్టెంబర్ 12 (తెలుగు జ్యోతి): రిపోర్టర్ మన్నే ప్రసాద్**

కూలీ పనులకు వెళ్లాల్సిన వేళ.. కిరాణా దుకాణాల ముందు మద్యం కోసం క్యూ కడుతున్న దృశ్యాలు. తెల్లవారుజామునే మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు అమీన్ పూర్ పరిధిలో కలకలం రేపుతున్నాయి. నిర్ణీత సమయాలకు విరుద్ధంగా కొన్ని ప్రాంతాల్లో మద్యం విక్రయాలు సాగుతున్నాయంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. కిరాణా దుకాణాల ముసుగులో బెల్ట్ షాపులు కొనసాగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**ఉదయం నాలుగు గంటల నుంచేనా**

అమీన్ పూర్ పెద్ద చెరువు పరిసరాలు, చెరువు కట్ట, బీరంగూడ, నరేగూడెం డబుల్ బెడ్‌రూం ఇళ్ల పరిధి తదితర ప్రాంతాల్లో తెల్లవారుజామునే మద్యం అందుబాటులో ఉంటోందని స్థానికులు చెబుతున్నారు. పనులకు వెళ్లే కార్మికులు, కూలీలు ఉదయాన్నే మద్యం సేవించడంతో కుటుంబాలపై ఆర్థిక భారం పడుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కిరాణా షాపులే అడ్డాగా..**

కిరాణా దుకాణాల పేరుతో కొనసాగుతున్న కొన్ని వ్యాపార కేంద్రాల్లో మద్యం నిల్వలు ఉంచి విక్రయిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. బీరంగూడ ఆలయ పరిసరాల్లోనూ ఇలాంటి విక్రయాలపై భక్తులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ప్రజలు, మహిళలు, వృద్ధులు సంచరించే ప్రాంతాల్లో మద్యం విక్రయాలు సాగితే శాంతిభద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

**అమీన్ పూర్ నుంచి బొల్లారం వరకు..**

అమీన్ పూర్‌తో పాటు బీరంగూడ, లాలాబాయి కాలనీ, శ్రీ వాణి నగర్, కిష్టారెడ్డిపేట, బొమ్మనకుంట, బొల్లారం, ఐలాపూర్ తండా తదితర ప్రాంతాల్లోనూ బెల్ట్ షాపుల తరహా విక్రయాలపై ఫిర్యాదులు, ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్నిచోట్ల నిర్ణీత సమయం దాటిన తర్వాత కూడా మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి.

**ఫిర్యాదులు వస్తున్నా.. తనిఖీలు ఏవి?**

ఇలాంటి ఆరోపణలపై గతంలోనూ వార్తలు, ఫిర్యాదులు వచ్చినప్పటికీ పరిస్థితిలో పెద్దగా మార్పు కనిపించడం లేదని స్థానికులు అంటున్నారు. అసలు అనుమతులు లేకుండా మద్యం విక్రయాలు జరుగుతున్నాయా? నిర్ణీత సమయాలకు విరుద్ధంగా దుకాణాలు తెరుస్తున్నారా కిరాణా దుకాణాల ముసుగులో బెల్ట్ విక్రయాలు సాగుతున్నాయా అనే అంశాలపై ఎక్సైజ్ అధికారులు ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

**ఎక్సైజ్ శాఖ స్పందించేనా?**

మద్యం విక్రయాలపై వస్తున్న ఆరోపణలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కార్మిక కుటుంబాల జీవితాలను ప్రభావితం చేస్తున్నాయన్న ఆరోపణలకు అడ్డుకట్ట వేయాలంటే అధికారులు ఇకనైనా ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అక్రమ మద్యం విక్రయాలపై వస్తున్న ఆరోపణలు నిజమేనా లేక కేవలం ప్రచారమేనా అన్నది ఎక్సైజ్ శాఖ తనిఖీలతో తేలాల్సి ఉంది.

## సెలవుల్లోనూ గ్రామీణ పాలనాధికారులపై రీ-సర్వే ఒత్తిడి!..



**వరుస సెలవులైనా తప్పని పని భారం అధికారుల ఆదేశాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న జీపీఓలు...**

**అదనపు పని ఒత్తిడి తగ్గించి, సెలవులు అమలు చేయాలని ప్రభుత్వం, ఉన్నతాధికారులకు విజ్ఞప్తి...**

**బోనకల్, సెప్టెంబర్ 12 తెలుగు జ్యోతి ప్రతినిధి మాగి ముఖేష్:**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం రావాల్సిన అధికారిక సెలవు దినాల్లో కూడా గ్రామ పాలనాధికారులు విశ్రాంతికి నోచుకోవడం లేదు. వరుసగా రెండవ శనివారం, ఆదివారం లాంటి ప్రభుత్వ సెలవులు వచ్చినప్పటికీ క్షేత్రస్థాయిలో వారిచేత రీ-సర్వే విధులు నిర్వహించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండల తహసీల్దార్ కార్యాలయ అధికారుల నిరంతర ఆదేశాలు, ఒత్తిళ్ల మేరకు సెలవు రోజుల్లో కూడా రెవెన్యూ శాఖ పరిధిలో భూమి రీ-సర్వే పనులు చేయిస్తుండటంతో సిబ్బంది తీవ్ర అసంతృప్తి చెందుతున్నారు.? సెలవులకు దక్కని ప్రాధాన్యతఅందరి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే తమకూ ప్రభుత్వ సెలవులు, కుటుంబ బాధ్యతలు ఉంటాయనే కనీస ఆలోచన కూడా లేకుండా అధికారులు వ్యవహరిస్తున్నారని జిపిఓలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరుస సెలవులు ఉన్నప్పటికీ, కేవలం వినాయక చవితి ఒక్కరోజు మాత్రమే సెలవు ఇస్తామని అధికారులు చెప్పడం దారుణమని వాపోతున్నారు. ప్రభుత్వ సెలవు దినమైన శనివారం నాడు కూడా మండలంలోని పలు గ్రామాల్లో క్షేత్రస్థాయి భూ రీ-సర్వే పనులను నిర్బంధంగా నిర్వహించారు.

**తీవ్ర మానసిక ఒత్తిడిలో సిబ్బంది**

పండుగ వాతావరణంలో కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాల్సిన సమయంలో, అధికారుల నిరంతర ఒత్తిడి కారణంగా క్షేత్రస్థాయిలోనే గడపాల్సి వస్తోందని రెవెన్యూ సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. వరుస సెలవులు ఉన్నప్పటికీ రీ-సర్వే లక్ష్యాల పేరుతో విరామం లేకుండా పని చేయిస్తున్నారని, దీనివల్ల తమపై తీవ్ర మానసిక ఒత్తిడి పెరుగుతోందని సదరు ఉద్యోగులు వాపోతున్నారు.?ప్రభుత్వం తక్షణమే స్పందించాలి నిరంతరం పని ఒత్తిడితో నలిగిపోతున్న తమ సమస్యపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని గ్రామ పాలనాధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. అదనపు పని ఒత్తిడిని తగ్గించి, ప్రభుత్వ సెలవులను క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేసేలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని ఉన్నతాధికారులను కోరుతున్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# రెండు వారాల వ్యవధిలోనే తల్లిదండ్రులను కోల్పోయిన రావుట్ల కుటుంబం....

**బోనకల్లు మండల టీడీపీ అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణకు మాతృవియోగం...**
**సీతమ్మ పార్థివదేహానికి నివాళులర్పించిన టీడీపీ కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం, కొండబాల కరుణాకర్...**

బోనకల్లు సెప్టెంబర్ 12 తెలుగు జ్యోతి ప్రతినిధి మాగి ముఖేష్;



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, బోనకల్లు మండల టీడీపీ అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ కుటుంబంలో తీవ్ర శోకం అలుముకుంది. ఆయన తల్లి రావుట్ల సీతమ్మ (90) వయోభారంతో సంబంధిత ఆరోగ్య సమస్యల కారణంగా శనివారం ఉదయం బ్రాహ్మణపల్లిలోని స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. తండ్రి మరణించిన రెండు వారాల వ్యవధిలోనే తల్లి కూడా కన్నుమూయడంతో రావుట్ల సత్యనారాయణ కుటుంబం తీవ్ర దిగ్భ్రాంతికి గురైంది. ఈ విషాద వార్త తెలియగానే పలువురు రాజకీయ ప్రముఖులు, పార్టీ నాయకులు బ్రాహ్మణపల్లికి చేరుకుని సీతమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన వాసిరెడ్డి రామనాథం...**

ఖమ్మం పార్లమెంటరీ టీడీపీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం సీతమ్మ పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించి, అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెండు వారాల వ్యవధిలోనే తండ్రి, తల్లి ఇద్దరినీ కోల్పోవడం సత్యనారాయణకు మరియు ఆయన కుటుంబానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. రావుట్ల కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సీతమ్మ మృతి పట్ల పలువురు టీడీపీ, కాంగ్రెస్ నాయకులు సంతాపాన్ని ప్రకటించారు. పార్థివదేహానికి పాలేరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కొండబాల కరుణాకర్ మధిర పట్టణ టీడీపీ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు జిల్లా తెలుగురైతు మాజీ అధ్యక్షుడు నందమూరి సత్యనారాయణ ఐటీడీపీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి వేమూరి సునీల్

**జిల్లా తెలుగుయువత బాధ్యులు మైనేని రవి**

బ్రాహ్మణపల్లి టీడీపీ గ్రామశాఖ అధ్యక్షుడు పాటిబండ్ల సుబ్బారావు ఐటీడీపీ జిల్లా బాధ్యులు షరీఫ్ టీడీపీ నాయకులు కర్నాటి అశ్వనీ కుమార్, నాగార్జున శ్రీనివాసరావు, కామినేని శ్రీనివాస్, మరీదు బరకయ్య, తాత సుధాకర్ కాంగ్రెస్ నాయకులు కందుల పాపారావు మరియు ఇతర స్థానిక నాయకులు, అభిమానులు. పార్టీలకు అతీతంగా నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సత్యనారాయణను, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

# బోనకల్ షైన్ హై స్కూల్లో ఘనంగా వినాయక చవితి వేడుకలు...

**ఏ పని తలపెట్టినా ప్రథమ పూజ విఘ్నేశ్వరుడికే కరస్పాండెంట్ షేక్ అన్సర్ పాషా....**
**పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలే వాడాలి - డైరెక్టర్ షేక్ లాల్ మహమ్మద్....**

బోనకల్ సెప్టెంబర్ 12 తెలుగు జ్యోతి ప్రతినిధి మాగి ముఖేష్;







స్థానిక షైన్ హై స్కూల్లో వినాయక చవితి వేడుకలను శనివారం అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణలో హాజరై అందరినీ అలరించారు. ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించిన ప్రదర్శనలో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ఇస్తూ మట్టితో పాటు కూరగాయలు, ఆకుకూరలు, రకరకాల ఆకులు మరియు పళ్ళతో తయారు చేసిన వినాయక విగ్రహాలు ప్రతి ఒక్కరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రతినిధులు మాట్లాడిన

**కరస్పాండెంట్ షేక్ అన్సర్ పాషా:**

"వినాయక చవితి అనేది హిందువులకు అత్యంత ముఖ్యమైన పండుగ. ఏ పని ప్రారంభించినా విఘ్నాలు కలగకుండా ఉండటానికి మనం ప్రథమంగా ఆ విఘ్నేశ్వరుడికే పూజలు నిర్వహిస్తాం." "పర్యావరణాన్ని పరిరక్షించడం మనందరి బాధ్యత. రసాయన విగ్రహాలకు దూరంగా ఉంటూ, అందరూ పర్యావరణ హితమైన మట్టి విగ్రహాలనే ఉపయోగించి పూజించాలి. "చిన్నారులు అంటే వినాయకుడికి ఎంతో ప్రీతి. పిల్లలు స్వయంగా తమ చేతులతో వివిధ రూపాల్లో వినాయక విగ్రహాలను ఎంతో ఉత్సాహంగా, సృజనాత్మకంగా తయారు చేయడం చూడటం చాలా సంతోషంగా ఉంది." ఈ వేడుకల్లో పాఠశాల కరస్పాండెంట్ షేక్ అన్సర్ పాషా, డైరెక్టర్ షేక్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపల్ అయిటిపాముల శ్వేత, అడ్మినిస్ట్రేటర్ దేగల వేలాద్రిలతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# "నవ శకం" సంస్థ ఆధ్వర్యంలో బ్రాహ్మణపల్లిలో ఘనంగా ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం....

**ప్రారంభించిన బ్రాహ్మణపల్లి గ్రామ ఉప,సర్పంచ్ ఏలూరి రవికుమార్....**

బోనకల్ సెప్టెంబర్ 12 తెలుగు జ్యోతి ప్రతినిధి మాగి ముఖేష్;







గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని బోనకల్ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామ ఉపసర్పంచ్ ఏలూరి రవికుమార్ పేర్కొన్నారు. శనివారం బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో "నవ శకం" స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం అత్యంత విజయవంతంగా ముగిసింది.?విజయవాడకు చెందిన ప్రముఖ 'రావెళ్ల కంటి హాస్పిటల్' వైద్య బృందం సారథ్యంలో నిర్వహించిన ఈ శిబిరానికి ఉపసర్పంచ్ ఏలూరి రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై, లాంఛనంగా రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**గ్రామీణులకే నాణ్యమైన వైద్యం - మేకల రమేష్...**

ఈ సందర్భంగా "నవ శకం" ఫౌండేషన్ వ్యవస్థాపకులు (ఫౌండర్) మేకల రమేష్ మాట్లాడుతూ... నిరుపేదలకు, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలను చెంతకే తీసుకురావాలనే ఉన్నతమైన లక్ష్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామంలోని పౌరులు, వృద్ధులు పెద్ద ఎత్తున తరలివచ్చి కంటి పరీక్షలు చేయించుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. శిబిరంలో రావెళ్ల కంటి హాస్పిటల్ నిపుణులైన వైద్య బృందం గ్రామస్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తగిన సలహాలు, సూచనలు మరియు మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మాగి ముఖేష్, "నవ శకం" స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పర్యావరణహిత వినాయక విగ్రహాల తయారీలో ఆదర్శ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ...





చింతకాని సెప్టెంబర్ 12 తెలుగు జ్యోతి ప్రతినిధి మాగి ముఖేష్;

పర్యావరణ పరిరక్షణను కాపాడడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని చాటిచెబుతూ నాగులవంచ శ్రీ ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వినాయక చవితి పండగను పురస్కరించుకుని ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ప్రమాదకర రసాయన రంగులకు దూరంగా ఉంటూ మట్టి, పిండి, మరియు వివిధ రకాల సహజ పదార్థాలతో రూపొందించిన పర్యావరణహిత వినాయక విగ్రహాల ప్రదర్శనను శనివారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ

**అందరి బాధ్యత - కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్...**

ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ మాట్లాడుతూ, విద్యార్థులు తమలోని సృజనాత్మకతను వెలికితీసి సహజ పదార్థాలతో అద్భుతమైన విగ్రహాలను తయారు చేయడం అభినందనీయమని కొనియాడారు. రసాయనాలతో కూడిన విగ్రహాల వల్ల చెరువులు, కాలువలు, మరియు నీటి వనరులు తీవ్రంగా కలుషితమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతికి హాని కలిగించని మట్టి విగ్రహాలనే పూజించి నీటి కాలుష్యాన్ని నివారించాలని, పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తించాలని పిలుపునిచ్చారు. ఆకట్టుకున్న చిన్నారి విద్యార్థుల సృజనాత్మకత పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న చిన్నారి విద్యార్థులు నేతి జశ్విత, కోపూరి నయిన, జల్లా వీక్షశ్రీ, కస్తూరి లీలాకృతి, బంధం శాంత కుమార్, మరియు ఎరదేశి హిమబిందు తమ చేతులతో రూపొందించిన వినాయక విగ్రహాలు ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల ప్రతిభను, పర్యావరణంపై ఉన్న శ్రద్ధను చూసి పాఠశాల యజమాన్యం మరియు ఉపాధ్యాయులు వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ వినూత్న ప్రదర్శన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయక అగమన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గణేష్



కూకట్ పల్లి, సెప్టెంబర్ 12 (తెలుగు జ్యోతి) :

శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఉమ్మడి ఆల్విన్ కాలనీ పరిలోని ఎల్లమ్మబండ కురుమ సంగం ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక అగమన కార్యక్రమంలో కాంగ్రెస్ సినియర్ నాయకులు జిల్లా గణేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ వినాయక నవరాత్రులు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అగమన ఊరేగింపులో నన్ను ముఖ్య అతిధిగా పిలవడం ఆనందంగా ఉందని, అలాగే నవరాత్రులు పండుగ అనందంగా జరుపుకోవాలని, వినాయక కృప మన అందరిపైన ఉండి సుఖసంతోషాలతో ఆనందంగా వుండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంగం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి పోతిరెడ్డి పల్లె శారద నిలయంలో బ్రహ్మ కమలం పువ్వు వికసించింది.

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 12 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.



సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి పట్టణం పోతిరెడ్డి పల్లె తిరుమల ఎంక్లేవ్ శారదా నిలయంలో బ్రహ్మ కమలం పువ్వు మూడు సంవత్సరాల తర్వాత వికసించింది. ఇంటి యజమాని, శారద సదాశివుడు, కాలనీవాసులు ,ఎం వరలక్ష్మి విట్టల్, లావణ్య శేఖర్ ,దీపిక, తదితర కాలనీవాసులు బ్రహ్మ కమలం పువ్వుకు హారతి ఇచ్చి పూజలు నిర్వహించారు. భగవంతుడి ఆశీర్వాదం, ఆశీస్సులు, మా కుటుంబ సభ్యుల పైన, కాలనీవాసులపైన, ఎల్లకాలం తోడై ఉండాలని భగవంతుని ప్రార్థించి వేడుకున్నారు.

# డ్రైనేజీ లీకేజీకి శాశ్వత పరిష్కారం చూపాలి -- వీరారెడ్డి నరేందర్ రెడ్డి

**నెల రోజులుగా డ్రైనేజీ లీకేజీ.. ప్రజల అవస్థలు పట్టించుకోరా**

తెలుగు జ్యోతి న్యూస్ జీడిమెట్ల: సెప్టెంబర్ 12

జీడిమెట్ల మీనాక్షి కాలనీ, అంగడిపేట రోడ్డులో వైన్ షాప్ సమీపంలో నెల రోజులుగా కొనసాగుతున్న డ్రైనేజీ లీకేజీ సమస్య స్థానిక ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. డ్రైనేజీ పైపుల నుంచి మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తుండటంతో స్థానికులు, పాదచారులు, వాహనదారులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. దుర్వాసనతో పాటు అపరిశుభ్ర వాతావరణం నెలకొని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ సమస్యను స్థానికులు శనివారం జీడిమెట్ల 132వ డివిజన్ (286, 287) బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకుని డ్రైనేజీ సమస్యను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత జలమండలి అధికారులకు ఫిర్యాదు చేసిన వీరారెడ్డి నరేందర్ రెడ్డి, నెల రోజులుగా కొనసాగుతున్న డ్రైనేజీ లీకేజీని తక్షణమే మరమ్మతు చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. రోడ్డుపై మురుగు నీరు ప్రవహించడం వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని, ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. డ్రైనేజీ సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ప్రజారోగ్యంపై కూడా ప్రభావం పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.

నెల రోజులుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నా సంబంధిత అధికారులు స్పందించకపోవడం సరికాదని, ఇకనైనా అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి డ్రైనేజీ లీకేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వీరారెడ్డి నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. "ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఎదురైనా వారి పక్షాన నిలబడి, సమస్య పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తాం. ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం" అని ఆయన స్పష్టం చేశారు.



# తెలంగాణ భవన్ లో బి ఆర్ ఎస్ మార్క్ అసెంబ్లీ నిర్వహించింది.












**సీఎంగా తలసాని శ్రీనివాస్ యాదవ్.**
**ఎమ్మెల్యే మాణిక్ రావు శాసనసభ స్పీకర్.**
**సీఎంగా తలసాని... కాంగ్రెస్ హామీల అమలుపై సెటైర్లు.**

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 12 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

తెలంగాణ భవన్ లో టిఆర్ఎస్ మాక్ అసెంబ్లీ నిర్వహించింది. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు శాసనసభ స్పీకర్ గా , తలసాని శ్రీనివాస్ యాదవ్ సీఎం గా వ్యవహరించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పాము, కానీ ఏ 100 రోజులు అని మేము చెప్పామా ఢిల్లీ వాళ్లతో, మా వాళ్లతో ఇబ్బందులు ఉన్నాయి, అంటూ సెటైర్లు వేశారు. ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అధ్యక్ష నేను సభ్యత్వ మాట్లాడతా ఎప్పుడైనా వేరే విషయాలు మాట్లాడానా అనగా, సీఎం తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ మీరు సభ్యత్వం మాట్లాడతారా ఏదైనా మాట్లాడు సబ్జెక్టు మాట్లాడి ఆన్సర్ చెప్పమంటే ఎలాదఅని ఎద్దేవా చేశారు. మీ నాయకుల గురించి మాట్లాడు, మీ కార్యకర్తల గురించి మాట్లాడు, మీ సొంతం కోసం మాట్లాడు. సబ్జెక్టు కాదు ఏదైనా మాట్లాడవచ్చు అని హేళనగా మాట్లాడారు. ఈ మాక్ అసెంబ్లీ సమావేశంలో సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. వీరితోపాటు నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి, పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మైపాల్ రెడ్డి, తన్నీరు హరీష్ రావు మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన వివిధ పార్టీల నాయకులు



**పలువురు పార్టీల చేరడంతో**
**273 వ డివిజన్ లో బీజేపీ జోష్**

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి సెప్టెంబర్ 12

నిజాంపేట్ సర్కిల్ నిజాంపేట్--273వ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ఎన్ ప్రసాద్ రాజు ఆధ్వర్యంలో నూతన సభ్యుల చేరిక కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీమతి కొల్లి మాధవి పాల్గొని వివిధ పార్టీల నుండి వచ్చిన నూతన సభ్యులను బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా నిజాంపేట్ డివిజన్ అధ్యక్షులు ప్రసాద్ రాజు మాట్లాడుతూ, బీజేపీ సిద్ధాంతాలు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బలమైన నాయకత్వం, దేశంలో జరుగుతున్న అభివృద్ధి పట్ల ఆకర్షితులై పలువురు పార్టీలో చేరడం సంతోషకరమని అన్నారు.అనంతరం రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షురాలు శ్రీమతి కొల్లి మాధవి నూతన సభ్యులను పార్టీలోకి ఆహ్వానిస్తూ, డివిజన్‌లో పార్టీని బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి నాయకులు, యువత, మహిళలు, కార్యకర్తలు అందరూ సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.పార్టీలో వ్యక్తిగత వర్గాలకు, వ్యక్తి రాజకీయాలకు స్థానం లేదని, పార్టీ కోసం అందరూ ఒక్కటిగా పనిచేయాలని ఆమె అన్నారు. బీజేపీలో చేరిన నూతన సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో ప్రతి కాలనీలో, ప్రతి బూత్‌లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. దేశం ఫస్ట్- పార్టీ నెక్స్ట్- సెల్ఫ్ లాస్ట్ అనే సిద్ధాంతంతో ప్రతి ఒక్కరూ పార్టీ కోసం అంకితభావంతో పనిచేయాలన్నారు..ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, లెక్చరర్లు, ఐటి, నాన్ ఐటి రంగాలకు చెందిన ప్రొఫెషనల్స్, డాక్టర్లు, న్యాయవాదులు, వివిధ వృత్తి రంగాలకు చెందిన నిపుణులు, యువత తదితరులు పెద్ద సంఖ్యలో బీజేపీలో నూతనంగా చేరడం విశేషం. వీరంతా బీజేపీ సిద్ధాంతాలు, దేశ అభివృద్ధి, ప్రజాసేవ పట్ల ఆకర్షితులై పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో సుమన్ రావు, డాక్టర్ ఎంఆర్ఎస్ రాజు, పద్మ ప్రసాద్, సాయి కృష్ణారెడ్డి, గోపతి సురేష్, ఉదయ్ కిరణ్, ప్రహ్లాజి, అజయ్ రెడ్డి, కృష్ణారెడ్డి, రెపన్ కాసి, కౌశిక్ నాయుడు, నరసింహారెడ్డి, గణేష్, విజయ్, గోపాలకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

**బీజేపీలోకి నూతనంగా చేరిన సభ్యులు:**
పద్మావతి, కార్తీక్, శివ పాటిల్, అరుణ్, అమరేందర్, రవిచరణ్, సుధాకర్, ఆంజనేయులు, శివ, ఆదినారాయణ, దిలీప్, కిషన్ ప్రసాద్, హమీద్ భాష, సుమన్, సంతోష్ రెడ్డి, సామ్రాట్, లింగమూర్తి, రఘునాథరెడ్డి, జగన్, బ్రహ్మానందరావు, రాజమౌళి, వెంకటేశ్వరరావు, షరీఫ్, మధు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుల పంపిణీ చేసిన అభయాంజనేయ స్వామి కమిటీ




నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి సెప్టెంబర్ 12

నిజాంపేట సర్కిల్ ప్రగతి నగర్ వాసవి లేఅవుట్ అభయ ఆంజనేయ స్వామి భక్త బృందం వారి ఆధ్వర్యంలో మట్టి వినాయకుల ఉచిత పంపిణీ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మట్టి వినాయకులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి వినాయకుడిని పూజిద్దాం -- పర్యావరణాన్ని కాపాడి పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకులను పూజించి చెరువులు, నీటి వనరులను కాపాడుదాం అనే సందేశంతో మట్టి వినాయకులను పంపిణీ చేశామని తెలిపారు.,మట్టి వినాయకుడు -- మన పర్యావరణానికి మేలు మన సంప్రదాయం -- మన బాధ్యతపర్యావరణాన్ని కాపాడటం మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో అభయ ఆంజనేయ స్వామి భక్త బృందం, వాసవి లేఔట్ సభ్యులు పాల్గొన్నారు.

## నాణ్యతకు ప్రాధాన్యం.. ప్రజల ఆరోగ్యానికి ప్రాముఖ్యత!




**వికారాబాద్ ప్రజలకు స్వచ్ఛమైన పాలు--కుండ పెరుగు అందిస్తున్న జి. వెంకట్ రెడ్డి**
**వికారాబాద్ జిల్లా బ్యూరోవి. వెంకటేష్ చారి**

తెలుగు జ్యోతి న్యూస్

వికారాబాద్: "మీ ఆరోగ్యం.. మీ చేతిలోనే" అనే నమ్మకంతో జి. వెంకట్ రెడ్డి ప్రజలకు నాణ్యమైన పాల ఉత్పత్తులను అందిస్తున్నారు. స్వచ్ఛమైన పాలతో తయారు చేసిన తాజా పాలు, కుండ పెరుగు, నెయ్యి, పన్నీర్ తమ వద్ద లభిస్తాయని ఆయన తెలిపారు. ప్రజలకు నాణ్యమైన, తాజా పాల ఉత్పత్తులను అందించడమే తమ ప్రధాన లక్ష్యమని జి. వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. స్వచ్ఛత, నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ వినియోగదారుల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా సేవలు అందిస్తున్నామని తెలిపారు. స్వచ్ఛమైన పాలు ౨ కుండ పెరుగు ౨ నెయ్యి ౨ పన్నీర్ నాణ్యతకు ప్రాధాన్యం.. ప్రజల ఆరోగ్యానికి ప్రాముఖ్యత! "మా వద్దకు రండి.. నాణ్యతను నమ్మకంగా తీసుకెళ్లండి" అంటూ జి. వెంకట్ రెడ్డి ప్రజలకు ఆహ్వానం పలికారు

## ఘనంగా బాల గణేష్ ఆగమనం



**బాల గణేష్ డి కి హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికిన మహిళలు**

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి సెప్టెంబర్ 12

నిజాంపేట సర్కిల్ నిజాంపేట్ బండారి లేఅవుట్ రోడ్ నెంబర్ 6 ఏ లో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాలలో భాగంగా శనివారం బాల గణపతి ఆగమన్ తో స్వాగతం పలికిన మహిళలు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని స్వామివారికి హారతులు ఇస్తూ ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతూ ఎటువంటి ఆటంకాలు లేకుండా పండగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని స్వామివారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. 11 రోజులు పాటు జరిగే వినాయకుని పూజలో భక్తులందరూ పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని కమిటీ వారు కోరారు. ఈ కార్యక్రమంలో వినాయక కమిటీ వారు మహిళలు పాల్గొన్నారు.

# మేం కొత్తగా పెట్టిందేమీ లేదు

-మొదటిపేజీ తరువాయి

పబ్లిక్‌డొమైన్‌లో పెట్టాలని, కోర్టుకు కూడా కాపీ ఇవ్వాలని, అన్ని జిల్లాల్లో ఇవ్వాలని, 22ఏ జాబితా నుంచి భూములను తొలగించాలంటే ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని కోర్టు సూచించింది. దీంతో కమిటీ ఏర్పాటు చేయడమే కాకుండా డిసెంబర్ 3, 2025న ఈ జాబితాను పబ్లిక్ డొమైన్‌లో పెట్టాం. అయితే, తక్కువ సమయం ఉన్నందున జీవో 121, ధరణి పోర్టల్ అమల్లోకి వచ్చిన సమయంలో ఏ భూములు ఈ జాబితాలో ఉన్నాయో వాటిని అప్‌డేట్ చేయకుండా అదే కాపీని అప్‌లోడ్ చేశాం. స్వార్థం, స్వలాభం కోసం చేసింది కాదు. తప్పు జరిగిన మాట వాస్తవం. దీనిపై నేను విచారం వ్యక్తం చేశాను. అయితే, యుద్ధ ప్రాతిపదికన సరిదిద్దుతున్నాం' అని రెవెన్యూ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. శనివారం అసెంబ్లీలో 22ఏ భూములపై స్వల్పకాలిక చర్చను పొంగులేటి ప్రారంభించారు. ఈ సందర్భంగా మూడున్నర గంటల పాటు ప్రసంగించారు. చేయాల్సింది చేసి, కొల్లగొట్టాల్సింది కొల్లగొట్టి నంగనాచిల్లా మాట్లాడుతున్నారని, దొంగే పోలీసును దొంగా దొంగా అన్నట్టుగా బీఆర్ఎస్ వైఖరి ఉందని ధ్వజమెత్తారు.

### 47,400 ఎకరాలు తగ్గింది

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యే నాటికి 220 జాబితాలో 1,02,52,690 ఎకరాల భూమి ఉంటే, 2026 ఆగస్టు 31 నాటికి 1,02,05,250 ఎకరాలు ఉందని చెప్పారు. అంటే 47,400 ఎకరాలు తగ్గిందని, ఇంకా తాము లక్షల ఎకరాలు కొత్తగా ఈ జాబితాలో చేర్చింది ఎక్కడని నిలదీశారు. రాష్ట్రం ఏర్పాటయ్యే నాటికి 1,95,812 ఎకరాల వ్యవసాయేతర భూములు 22ఏ జాబితాలో ఉంటే ఇప్పుడు 1,94,543 ఎకరాలున్నాయని, దాదాపు 800 ఎకరాలు తగ్గితే తాము కొత్తగా ఏం చేరుస్తామని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 22ఏ జాబితా నుంచి తొలగించిన ప్రతి అంగుళం భూమికి కాగితాలున్నాయని, టీఎం--15 మాడ్యూల్ ద్వారా ప్రజల పట్టా భూములైన 23వేల ఎకరాలను వారికి ఇచ్చేశామని, జీవోలు, మెమోల ల్వ్ద్వారా మరో 20వేల ఎకరాలు ప్రజలకే ఇచ్చామన్నారు. అయితే, బీఆర్ఎస్ హయాంలో ఈ జాబితా నుంచి తొలగించిన 23వేల ఎకరాల భూమికి కాగితాల్లేవని కమిటీ చెప్పిందన్నారు. 22ఏ జాబితా కారణంగా రిజిస్ట్రేషన్లు తగ్గాయని అనడంలో వాస్తవం లేదన్నారు. ఈ విషయంలో బీఆర్ఎస్, బీజేపీలు ఒక్కటేనని, ఇక్కడ పలికే చిలుకలు మాత్రమే వేరని, కానీ పలుకులు మాత్రం ఒకటేనన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు, ఏలేటి మహేశ్వర్‌రెడ్డిలు ఒకే తరహాలో మాట్లాడిన మాటలను స్పీకర్ అనుమతితో సభకు వీడియో ద్వారా వినిపించారు.

### శకుని మామ చేసి ఉంటే..

'అగిపెట్టెల అబద్ధాల రావు, శకుని మామ తొమ్మిదిన్నరేళ్లు అధికారంలో ఉన్నారు. అప్పుడే వారు ఈ జాబితాను సరిచేసి ఉంటే ఇప్పుడు సమస్య వచ్చేది కాదు. వారు తెచ్చిన ధరణి కారణంగా ఎంతో మంది ఆత్మహత్యల పాలయ్యారు. ఇప్పుడేదో మాట్లాడుతున్నారు. మనిషి రక్తం మరిగిన పులి మళ్లీ మళ్లీ తిరిగినట్టు అధికారం కోసం దోచుకోవడం కోసం నోరు తెరిస్తే అబద్ధాలాడుతున్నారు. కానీ ఆ పులికి తెలియదు.. వచ్చి రేవంత్‌రెడ్డి అనే బోనులో పడతాడని. ముక్కుతాడు వేసి కట్టేస్తాడని తెలియదు. నిద్ర పట్టని రాత్రులు గడుపుతూ రోడ్డెక్కి ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారు. 22ఏ జాబితాతో రాష్ట్రం అతలాకుతలమవుతున్నప్పుడు పిల్లకాకులు అరవడమెందుకు? ప్రధాన ప్రతిపక్ష నేత వచ్చి మాట్లాడొచ్చు కదా? సలహాలు ఇవ్వచ్చు కదా? వసతులు, ఏర్పాట్లు కావాలి కానీ ప్రజలకు సమస్య వచ్చినప్పుడు కనుచూపు మేరలో కనిపించవా? నువ్వున్నప్పుడు నేను మాట్లాడాలనే కోరిక అలానే మిగిలిపోయేట్టుంది' అని పొంగులేటి చెప్పారు.

### మొహం చాటేయడం అలవాటే..

22ఏ జాబితాలో ఉన్న భూములను చూపెట్టి పేదల కడుపుకొట్టారని, అందుకే సమాధానం చెప్పాల్సి వస్తుందని సభలో గందరగోళం సృష్టించి ప్లాన్ ప్రకారం పారిపోయారని పొంగులేటి అన్నారు. అయితే, చర్చకు మొహం చాటేయడం వారికి అలవాటేనని, సభ నుంచి వారు పారిపోయినా ప్రజలకు వాస్తవాలను వివరించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ఇప్పుడు 22ఏ జాబితా కారణంగా అక్కడక్కడా ప్రజలు ఇబ్బంది పడుతున్న మాట వాస్తవమే అని, కానీ ధరణిని అమల్లోకి తెచ్చినప్పుడు మూడు నెలల పాటు అసలు రిజిస్ట్రేషన్లనే నిలిపివేశారని గుర్తు చేశారు. తాము అధికారంలోకి వచ్చే నాటికి 387 గ్రామాలకు నక్షాల్లేవని, ఆయా గ్రామాల్లో సర్వే చేసి భూముల సమస్యలు తీరుస్తున్నామని చెప్పారు. ఇందుకోసం మొదటి దశలో భాగంగా 70 రోవర్లు కొనుగోలు చేశామని, 32 జిల్లాల్లోని 70 చొప్పున గ్రామాల్లో తొలిదశలో పైలట్ సర్వే చేస్తున్నామన్నారు. నవంబర్ చివరికల్లా ఈ సర్వే పూర్తవుతుందని అన్నారు.

### 23వేల ఎకరాలు అక్రమంగా బదిలీ

ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని వారు చేసిన అక్రమాలపై ఫోరెన్సిక్ ఆడిటింగ్ నిర్వహిస్తే అనేక భయంకర విషయాలు వెలుగులోనికి వచ్చాయని పొంగులేటి చెప్పారు. పైలట్‌లో భాగంగా సిద్ధిపేట, సిరిసిల్లలో ఆడిట్ చేస్తే 23వేల ఎకరాల భూమిని 13వేల ఖాతాలకు బదిలీ చేసినట్టు తేలిందన్నారు. ఏ భూమి ఎవరి ఖాతాలోకి వెళ్లింది.. విదేశాల్లో జరిగిన లావాదేవీలేంటి? అక్కడ కట్టుకున్న హోటళ్ల వివరాలను ప్రత్యేక విచారణ బృందం (సెట్)కు పంపామని తెలిపారు. అధికారం పోయిన తర్వాత కూడా అధికారంలోనే ఉన్నామని భ్రమపడుతూ, పాత వ్యవస్థలను ఉపయోగించుకుని పేదల భూములను కొల్లగొట్టాలనే ఆలోచనలను మానుకోవాలని హితవు పలికారు. అసలు 22ఏ భూముల విషయంలో కొన్ని సమస్యలను గుర్తించామని, వాటిపై సభ సూచన మేరకు త్వరలోనే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని పొంగులేటి వెల్లడించారు. యూఎల్‌సీ భూములు, జీహెచ్ఎంసీతో పాటు హెచ్ఎండీఏ, డీటీసీపీలు అనుమతిలిచ్చిన లేఅవుట్లు, జీవో 59, జీవో 118, అసైన్డ్ భూముల్లో కట్టుకున్న ఇళ్లు, ఇందిరమ్మ హౌసింగ్ కింద కేటాయించిన ఇంటి స్థలాలు, నాలా మార్పిడి కాని భూములు, ప్రభుత్వ భూముల్లో అనధికారిక లేఅవుట్ల విషయంలో సమస్యలున్నాయని, వీటిని సభ నిర్ణయం మేరకు పరిష్కరించడానికి ప్రభుత్వానికి ఎలాంటి భేషజాలు లేవని పొంగులేటి స్పష్టం చేశారు.

### ధరణి దందాతో రూ.లక్షల కోట్లు కొల్లగొట్టారు...

--ఎన్నికల్లో ఖర్చుకు వాడారు

--హరీశ్‌రావు సొంత మామకు ప్రభుత్వ భూమిని కట్టబెట్టించారు

--ఇలా పొందినవారిలో పల్లా రాజేశ్వరరెడ్డి, గంగుల కమలాకర్ ఉన్నారు

ధరణి పోర్టల్‌ను అట్టుపెట్టుకుని బీఆర్ఎస్ పెద్దలు రూ.లక్షల కోట్లు కొల్లగొట్టారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. అలా వచ్చిన డబ్బును గత ఎన్నికల్లో ఖర్చు కోసం వాడుకున్నారన్నారు. ఎకరాల కొద్దీ భూమిని నిషేధిత జాబితా నుంచి తప్పించి పట్టా భూములుగా మార్చి విక్రయించి భారీగా డబ్బు పోగు చేసుకున్నారన్నారు. అలాంటి లావాదేవీలకు సంబంధించి తమ ప్రభుత్వం గుర్తించిన భూములను తిరిగి నిషేధిత జాబితాలోకి చేరుస్తూ, అవి పేదలకు దక్కేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. 22ఏకు సంబంధించి శాసనసభలో జరిగిన స్వల్పకాలిక చర్చను ప్రారంభిస్తూ ఆయన సుదీర్ఘంగా మాట్లాడారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆయన కుమారుడు కేటీఆర్, మేనల్లుడు హరీశ్‌రావులను ప్రధాన పాత్రధారులుగా పేర్కొంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్‌ను శకుని మామ అని, హరీశ్‌రావును అగ్గిపెట్టెల అబద్ధాల రావు, అని కేటీఆర్‌ను డ్రామాల వ్యక్తి అంటూ పదేపదే సంబోధించారు.

### ఉదాహరణలతో సభ ముందు...

ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని అసైన్‌మెంట్, భూదాన్ భూములను నిషేధిత జాబితా నుంచి తప్పించి పట్టా భూములుగా మార్చి ప్రైవేట్ పరం చేశారంటూ మచ్చుకు కొన్ని ఉదంతాలుగా సభ దృష్టికి తెచ్చారు. పొంగులేటి మాటల్లోనే... 'సిద్ధిపేట జిల్లా కొండపాక మండలం వెలికట్ట గ్రామంలో సర్వే నెం.271లో 327.09 ఎకరాల ప్రభుత్వం భూమిని గతంలో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పట్టాల కోసం కేటాయించింది. ఇందులో 6.18 ఎకరాల భూమిని గత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న హరీశ్‌రావు తన సొంత మామ (భార్య తండ్రి) హన్మంతరావుకు కట్టబెట్టించారు. ఇందులో కొంత భూమికి సంబంధించి మిషన్ భగీరథ పరిహారం కూడా పొందారు.

మెదక్ జిల్లా శివంపేట మండలం సిక్లిందాపూర్ గ్రామంలో సర్వే నెం.33 నుంచి 87 వరకు ఉన్న 569.05 ప్రభుత్వ భూమిలో 2023 అక్టోబరు 5న 372.32 ఎకరాలకు సంబంధించి ఆక్యుపెన్సీ రైట్స్ సర్టిఫికెట్ (ఓఆర్సీ) జారీ చేశారు. దాన్ని మొత్తంగా స్వాహా చేశారు. ఆ రూపంలో పోగుచేసుకున్న రూ.కోట్ల మొత్తాన్ని ఎన్నికల ఖర్చుగా వినియోగించారు.

మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం చిప్పలతుర్తి గ్రామ సర్వే నం.58, 59లో ఉన్న 476.30 ఎకరాలు ప్రభుత్వం భూమిలో.... 112.21 ఎకరాల భూమిని 22ఏ జాబితా నుంచి తప్పించి ఓ కుటుంబంలోని సభ్యుల పేర్లతో ఓఆర్సీ జారీ చేశారు. ఇక్కడే 195.25 ఎకరాలను కూడా నిషేధిత జాబితా నుంచి తొలగించి పట్టాలు జారీ చేసే సమయంలో కొందరు పసిగట్టి ఏసీబీకి ఫిర్యాదు చేశారు. దీంతో ఆ బాగోతం వికటించి తిరిగి ఆ భూములు నిషేధిత జాబితాలోకి చేరాయి. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం వట్టినాగుల పల్లి గ్రామంలో సర్వే నం. 186 నుంచి 189లో ఉన్న 29.27 ఎకరాల భూదాన్ భూమి ఉండగా, దాన్ని పట్టా భూమిగా కన్వర్ట్ చేయించారు. ఇందులో 24.27 ఎకరాలను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి, మరో ఇద్దరి పేరుతో రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ భూమి ప్రస్తుత విలువ రూ.3 వేల కోట్ల వరకు ఉంటుంది. ఇప్పుడు దీన్ని మేము తిరిగి నిషేధిత జాబితాలో చేర్చాం.

? ఇదే గ్రామం శంకర్‌హిల్స్ ఏరియాలోని సర్వే నం. 111--191 లోని 460 ఎకరాల భూమికి పట్టాదారులు గతంలో ఓ ప్రైవేటు సంస్థకు జీపీఏ ఇచ్చారు. దాన్ని ఆ సంస్థ 3,333 ప్లాట్లుగా విడదీసి విక్రయిస్తోంది. మరోవైపు ఆ భూమిని మరో సంస్థకు మరోసారి జీపీఏ చేశారు. ఆ సంస్థ ఎకరాల రూపంలో విక్రయిస్తోంది. దీనిపై కొందరు కోర్టుకు వెళ్లగా స్టేటస్‌కో జారీ అయింది. 2022లో నాటి ప్రభుత్వం ఆ భూమిని నిషేధిత జాబితాలో పెట్టింది. తర్వాత 226.06 ఎకరాలను ఆ తర్వాత నిషేధిత జాబితా నుంచి తప్పించి ప్రైవేటు వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేశారు. అలా పొందినవారిలో బీఆర్ఎస్ నేత గంగుల కమలాకర్ కూడా ఉన్నారు'

# పన్నుపై అపోహాలొద్దు

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లాలు రాష్ట్ర ఆర్థిక ఉత్పత్తిలో మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయని వివరించారు. శనివారం మధ్యాహ్నం తర్వాత శ్రీధర్‌బాబు బిల్లుపై జరిగిన చర్చలో పలు పార్టీల సభ్యులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. బిల్లులో పెట్టిన 20 శాతాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆమోదం మేరకు 10 శాతానికి తగ్గిస్తున్నట్టు చెప్పారు. ఔటర్ రింగ్‌రోడ్డు వరకు విస్తరించిన హైదరాబాద్ నగరాన్ని పర్యవేక్షించేందుకు ముఖ్యమంత్రి చైర్మన్‌గా ప్రత్యేక కార్యనిర్వాహక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. నీటి సరఫరా, మురుగునీటి నిర్వహణ, రవాణా, ట్రాఫిక్ నియంత్రణ, వరదల నివారణ, చెత్త నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల్లో వివిధ సంస్థలు, శాఖల మధ్య సమన్వయం అవసరమన్నారు. భవిష్యత్‌లో నగర అవసరాలకు అనుగుణంగా ఈ వ్యవస్థ పనిచేసేలా క్యూర్ చట్టాన్ని రూపొందిస్తున్నట్లు వివరించారు. అనంతరం బిల్లు ఆమోదానికి ప్రతిపాదించిన సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ కూడా ఈ అంశాన్ని వివరించారు. పన్నుల పెరుగుదలను 20 నుంచి 10 శాతానికి తగ్గిస్తూ బిల్లులో సవరణ చేయాలని సీఎం చేసిన ప్రతిపాదనను సభ ముందు ఆమోదానికి పెట్టారు. ఈ సవరణతోపాటు క్యూర్ బిల్లుకు సభ ఆమోదం తెలిపింది.

### ఎంఐఎం, బీజేపీ ఏకాభిప్రాయం

పాల్వాయి హరీశ్‌బాబు (బీజేపీ) లేవనెత్తిన అంశాన్ని ప్రస్తావిస్తూ కోర్ రీజియన్‌లో ముఖ్యమంత్రి అధ్యక్షతన ఏర్పాటు చేసే అపెక్స్ కౌన్సిల్ కేవలం విధాన నిర్ణయాల కోసమేనని, ఈ సమావేశాలకు అవసరమైతే మేయర్లను ఆహ్వానిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. ఈ కౌన్సిల్ ఏర్పాటు ద్వారా మేయర్లు, కార్పొరేటర్ల స్థానిక అధికారాలపై ఎలాంటి ప్రభావం ఉండబోదని వివరించారు. ఇందుకు విభేదించిన హరీశ్‌బాబు అపెక్స్ కౌన్సిల్‌కు మేయర్లను రమ్మనకపోతే వారికి ఇంకేం అధికారాలుంటాయని ప్రశ్నించారు. ఎంఐఎం సభ్యుడు జుల్ఫికర్ అలీ జోక్యం చేసుకుంటూ.. అపెక్స్ కౌన్సిల్ సమావేశాలకు మేయర్లను ఆహ్వానించాల్సిందేనని డిమాండ్ చేశారు. దీంతో పాల్వాయి హరీశ్‌బాబు బల్లలు చరిచి మరీ అభినందించారు. ఎంఐఎం సభ్యుడు కూడా అదే చెబుతున్నాడంటూ అధికార పక్షానికి చూపెట్టే ప్రయత్నం చేశారు. వెంటనే శ్రీధర్‌బాబు జోక్యం చేసుకుంటూ... జుల్ఫికర్ అలీని హరీశ్‌బాబు గైడ్ చేస్తున్నారని, అందుకే ఆయన ఆ కోణంలో మాట్లాడుతున్నారని బదులిచ్చారు. మూడు కార్పొరేషన్లను నియంత్రించేందుకు అపెక్స్ కౌన్సిల్ ఏర్పాటు చేయడం లేదని, ఈ కౌన్సిల్ విశాల దృక్పథంతో పనిచేస్తుందని వివరణ ఇచ్చారు.

### ప్రజలపై తీవ్ర భారం: అక్బరుద్దీన్

క్యూర్ బిల్లులోని పలు అంశాలు రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయని, బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ తీవ్ర అభ్యంతరం తెలిపారు. బిల్లు న్యాయస్థానాల్లో నిలవదని, సెలక్ట్ కమిటీకి పంపాలని డిమాండ్ చేశారు. క్యూర్ పరిధిలోని కార్పొరేషన్ల మేయర్, డిప్యూటీ మేయర్ల అధికారాలకు కత్తెరేసి కీలక అధికారాలను క్యూర్ అపెక్స్ కౌన్సిల్‌కు, పురపాలక, పట్టణాభివృద్ధి ముఖ్యకార్యదర్శి నేతృత్వంలోని క్యూర్ ఎగ్జిక్యూటివ్ కమిటీకి అప్పజెప్పారని తప్పుబట్టారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులకు అధికారాలు అప్పజెప్పకపోతే ఎన్నికలు నిర్వహించి ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న వార్షిక అద్దె విలువకి బదులుగా ప్రభుత్వం నిర్ణయించే మార్కెట్ విలువ ఆధారంగా ఆస్తి పన్నులను విధించాలని బిల్లులో పొందుపర్చడం పట్ల అభ్యంతరం తెలిపారు. స్థలం, భవనం మార్కెట్ విలువలను కలిపి ఆస్తి పన్నులు విధిస్తే నగర ప్రజలపై తీవ్ర భారం పడుతుందని తప్పుబట్టారు. ఏటా 20 శాతం ఆస్తి పన్నులు పెంచాలని బిల్లులో ప్రతిపాదించడాన్ని వ్యతిరేకించారు. ఆస్తుల మ్యుటేషన్ చేసుకున్న మాత్రాన వాటిపై హక్కులు రావని బిల్లులో పెట్టారని తప్పుబట్టారు. మరో ఆరు నెలల్లో మూడు కార్పొరేషన్ల ఎన్నికలకు వెళ్లనున్న నేపథ్యంలో ఈ బిల్లుతో ప్రభుత్వానికి ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. హైదరాబాద్‌లో భూగర్భ కేబుల్ వ్యవస్థ ఏర్పాటుకి సంబంధించిన రూ.1,400 కోట్లు విలువైన కాంట్రాక్టును ఒకే కంపెనీకి ప్రభుత్వం ఇవ్వడాన్ని అక్బరుద్దీన్ ప్రశ్నించారు. బిల్లుపై బీజేపీ బహిష్కృత ఎమ్మెల్యే రాజాసింగ్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉత్తమ్ పద్మావతిరెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, నవీన్‌యాదవ్ సైతం మాట్లాడారు.

### కోర్టుల్లో నిలబడదు: పాల్వాయి హరీశ్

'క్యూర్'చట్టం న్యాయస్థానం ముందు నిలబడదని, దానిని ఉపసంహరించుకోవాలని బీజేపీ సభ్యుడు పాల్వాయి హరీశ్‌బాబు డిమాండ్ చేశారు. ఈ బిల్లుకు తమ పార్టీ పూర్తిగా వ్యతిరేకమన్నారు. ఈ చట్టం అమలులోకి వస్తే... మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లకు ఎలాంటి అధికారాలు ఉండవని, సీఎంకు అపరిమిత అధికారాలను కట్టబెడ్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ బిల్లుకు సంబంధించి 4,100 అభ్యంతరాలు వస్తే.. అందులో 3 వేలకు పైగా ఆస్తిపన్ను పెంపుదలపై ఆందోళన వ్యక్తమైందన్నారు.

### విశ్వనగరం ట్యాగ్ ఉండాలి: కూనంనేని సాంబశివరావు

వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌కు విశ్వనగరం ట్యాగ్ ఉండాలని, అందుకోసం అధికార వికేంద్రీకరణతో మరింత అద్భుత నగరంగా తీర్చిదిద్దాలని సీపీఐ పక్షనేత కూనంనేని సాంబశివరావు చెప్పారు. విశ్వనగరం ట్యాగ్ వస్తేనే.. పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తారన్నారు. విస్తీర్ణంలో మూడో స్థానంలో.. జనాభాలో ఏడో స్థానంలో మన రాజధాని ఉందన్నారు.

### మండలిలో క్యూర్ బిల్లు

జిల్లాల విభజన అంతా అశాస్త్రీయమే: శ్రీధర్‌బాబు

సాక్షి, హైదరాబాద్: పది జిల్లాలున్న తెలంగాణ రాష్ట్రాన్ని 33 జిల్లాలుగా ఎలా విభజించారో బీఆర్ఎస్ నేతలు ప్రజలకు సమాధానం చెప్పాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. జిల్లాల విభజన పూర్తిగా అశాస్త్రీయంగా జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇందులో భాగంగానే క్యూర్ బిల్లును రూపొందించినట్లు వివరించారు. శాసనమండలిలో ఆయన క్యూర్ బిల్లును ప్రవేశపెట్టి మాట్లాడారు.

## అన్ని సౌకర్యాలు అందిస్తాం

-మొదటిపేజీ తరువాయి

సూచించారు. ఇందుకు నిర్వాహకుల నుంచి సహకారం ఉండాలన్నారు. హైదరాబాద్ ప్రశాంతంగా ఉంటేనే పెట్టుబడులు వస్తాయని అన్నారు. సమస్యలు ఏమున్నా పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

### దరఖాస్తు చేసుకుని ఉచిత విద్యుత్ పొందాలి

దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మండప నిర్వాహకులు సంబంధిత అధికారుల వద్ద దరఖాస్తు చేసుకుని ఉచిత విద్యుత్ పొందాలని సూచించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత సంప్రదాయాన్ని పునరుద్ధరించామన్నారు. సమస్యలు తెలుసుకునేందుకు స్వయంగా తానే సమీక్ష నిర్వహిస్తున్నామన్నారు. మండపాలకు అతిథులను ఆహ్వానిస్తే నిర్వాహకులు ఆ వివరాలు స్థానిక కమిషనరేట్?కు అందించాలని సూచించారు. ఊహించని పరిణామాలు జరిగినపుడు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకునేందుకు ఆ సమాచారం ఉపయోగపడుతుందని ఆయన వివరించారు.

### మండపాల సమాచారం ముందుగానే ఇవ్వాలి

ఎక్కడెక్కడ మండపాలు ఏర్పాటు చేస్తున్నారో ముందుగానే సమాచారం అందిస్తే పోలీసులకు ట్రాఫిక్, బందోబస్తు నిర్వహణకు సులభంగా ఉంటుందని రేవంత్ రెడ్డి అన్నారు. అభివృద్ధి చేస్తున్న చెరువుల వద్ద బతుకమ్మల కుంటలు ఏర్పాటు చేసినట్లే గణేశ్ నిమజ్జనాలకు అనుగుణంగా నిర్మాణ సమయంలోనే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చెరువుల వద్ద చుట్టూ క్రేన్స్ ఏర్పాటుకు అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ రివ్యూకు మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్?, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, శ్రీగణేశ్ హాజరయ్యారు.

## ఎప్పటిలోగా తొలగిస్తారో చెప్పాలి

-మొదటిపేజీ తరువాయి

తొందరలో లిస్ట్ అప్‌లోడ్ చేయడం వల్ల తప్పు జరిగిందని పొంగులేటి ఒప్పుకున్నారన్నారు. తప్పు ఒప్పుకున్నప్పుడు బాధితులకు క్షమాపణ చెప్పి, సమస్యను ఎప్పటిలోగా పరిష్కరిస్తారో ప్రకటించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. 22ఏ జాబితాలో ఎన్ని ఎకరాలు చేర్చారు, ఎన్ని తొలగించారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఇల్లు జాబితా నుంచి తొలగించినట్టే ప్రజల భూములను కూడా జాబితా నుంచి తొలగించాలని హరీశ్‌రావు కోరారు.

### కాంగ్రెస్ సర్కారే భూమి, ఎన్‌వోసీ ఇచ్చింది..

తన కుటుంబ సభ్యులపై పొంగులేటి చేసిన ఆరోపణలను హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. తన మామ హన్మంతరావు రిటైర్డ్ బ్యాంకు అధికారి అని, ఆయన కొండపాకలో భూమి కబ్జా చేశారన్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. ఎక్స్ సర్వీస్‌మన్ సత్యనారాయణకు 1995లో అప్పటి ప్రభుత్వం ఆ భూమిని కేటాయించిందని, 2010లో కాంగ్రెస్ ప్రభుత్వమే ఎన్‌వోసీ ఇచ్చిందని వివరించారు. ఆ ఎన్‌వోసీ ఆధారంగా తన మామ చెక్ ద్వారా డబ్బు చెల్లించి, అప్పటి ప్రభుత్వ నిబంధనల ప్రకారం చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. భూమి కేటాయించి ఎన్‌వోసీ ఇచ్చిందీ కాంగ్రెస్... రిజిస్ట్రేషన్ చేసింది కూడా నాటి కాంగ్రెస్ ప్రభుత్వమే అని పేర్కొన్నారు. ఎకరం రూ.15 కోట్లు విలువ చేస్తుందని చెబుతూ, రూ.50 లక్షలకు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారంటూ పొంగులేటి చేసిన వ్యాఖ్యలు కూడా తప్పేనన్నారు. కొండపాక సిద్దిపేట నియోజకవర్గంలో కాకుండా గజ్వేల్ నియోజకవర్గంలో ఉందని, ఈ విషయంలోనూ మంత్రి తప్పుగా మాట్లాడారని పేర్కొన్నారు. నాదర్‌గుల్, ఖాజాగూడ భూములు, ఫీనిక్స్ కంపెనీ ఒప్పందం తదితర అంశాలపై తాను లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.

### నిరూపిస్తే రాజీనామా చేస్తా: పల్లా

జనగామ, వట్టినాగులపల్లి భూముల వ్యవహారంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మండిపడ్డారు. వట్టినాగులపల్లిలో రూ.3 వేల కోట్ల విలువైన 29 ఎకరాల భూదాన్ భూమిని తాను తీసుకున్నానని పొంగులేటి ఆరోపించారని, ఇందులో వాస్తవం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందే తనకు ఎకరం పది గుంటల భూమికి అగ్రిమెంట్ జరిగిందని, రాష్ట్రం ఏర్పడిన తొలి నెలలోనే రిజిస్ట్రేషన్ చేయించుకున్నానని తెలిపారు. ఇది భూదాన్ భూమి కాదని 2008లోనే కోర్టు స్పష్టం చేసిందన్నారు. తనకు ఉన్నది ఎకరం పది గుంటలేనని, 33 ఎకరాల్లో మైనంపల్లి సోదరులు ప్లాట్లు కొనుగోలు చేశారని, అందులో 8.10 ఎకరాలు మైనంపల్లి చంద్రశేఖర్ పేరున ఉన్నాయని, వాటితో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. తాను హరీశ్‌రావుతో కలిసి జనగామకు వెళ్లి ప్రభుత్వ అక్రమాలను బయటపెట్టినందుకే తనపై కక్ష పెంచుకున్నారని ఆరోపించారు. తన భూమిని 22ఏ జాబితాలో చేర్చి బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని, కోర్టు కూడా తన భూమి విషయంలో జోక్యం చేసుకోవద్దని చెప్పిందన్నారు. 29 ఎకరాల భూమి తనదని పొంగులేటి నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, నిరూపించలేకపోతే పొంగులేటి రాజీనామా చేస్తారా అని పల్లా సవాల్ విసిరారు.

## 12 గంటలు ఉత్త 'కోతలే'

**మహబూబ్‌నగర్:** ఎల్‌నినో, వర్షాభావంతో రాష్ట్రంలో ఈ వానాకాలం సీజన్‌లో పంటలు సాగు చేసిన రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. వరుణుడు కరుణించకపోతాడా అనే ఆశతో వర్షాధారంగా సాగు చేసిన పంటలు ఇప్పటికే చేతికందకుండా పోయాయి. బోర్లు, బావుల కింద వేసినవి సైతం ఎండుముఖం పడుతుండటంతో రైతాంగం కన్నీరుమున్నీరవుతోంది. వ్యవసాయానికి త్రీఫేస్ కరెంట్ సరఫరాలో అప్రకటిత కోతలు అమలు చేస్తుండడమే ఇందుకు కారణం. నీళ్లున్నా, విద్యుత్ కోతలతో తడులందించలేని దుస్థితిలో పలు ప్రాంతాల్లో రైతులు రోడ్డెక్కుతున్నారు.

### దాదాపుగా 5 నుంచి 8 గంటలు మాత్రమే..

రాష్ట్రంలో ఈ వానాకాలం సీజన్‌లో మొత్తంగా 1,19,55,375 ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. ఇందులో వరి 50,92,817, పత్తి 48,21,503 ఎకరాల్లో సాగైనట్లు వ్యవసాయశాఖ నివేదికలు చెబుతున్నాయి. మొత్తం సాగులో వరి, పత్తి పంటల వాటా 82.9 శాతంగా ఉంది. అయితే వ్యవసాయానికి 12 గంటలపాటు త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేస్తున్నామని అధికారులు చెబుతున్నా.. ఐదు నుంచి ఎనిమిది గంటలే ఇస్తున్నట్లు 'సాక్షి'బృందం పరిశీలనలో తేలింది. ఉదయం 5.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిరంతరాయంగా త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేయాల్సి ఉండగా.. దఫాల వారీగా అనధికారికంగా కోతలు అమలు చేస్తున్నారు. జిల్లాల వారీగా సరఫరా సమయాలతోపాటు కోతల సమయంలోనూ తేడాలు ఉన్నాయి.

### ఒక్కో జిల్లాలో ఒక్కోలా..

-- జోగులాంబ గద్వాల జిల్లాలో జిల్లాలో వ్యవసాయానికి కేవలం ఐదారు గంటలు మాత్రమే త్రీఫేస్ కరెంట్ ఇస్తున్నారని.. అది కూడా లో ఓల్టేజీతో సరఫరా చేస్తుండడంతో మోటార్లు కాలి పోతున్నాయి.

-- ఖమ్మం జిల్లాలో రోజుకు ఐదు నుంచి ఏడు గంటలే వ్యవసాయ విద్యుత్ సరఫరా చేస్తున్నట్టు తెలుస్తోంది. ప్రాంతాల వారీగా ఉదయం 8 నుంచి 12 గంటల వరకు కోత పెడుతుండడంతో చివరి పంటకు నీరందడం లేదు. వేంసూర్ మండలంలో బోరుబావుల్లో నీళ్లున్నా.. తడులందకపోవడంతో పలువురు రైతులు ఎండిన వరిని తొలగించి.. జొన్న సాగు చేపట్టారు.

-- కామారెడ్డి జిల్లాలో రోజుకు ఆరు నుంచి ఏడు గంటలు మాత్రమే వ్యవసాయానికి త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేస్తున్నట్టు రైతులు చెబుతున్నారు. కరెంట్ ట్రిప్ కావడం, లోఓల్టేజీ సమస్యతో మోటార్లు తరచు కాలిపోతున్నాయని.. ఒకసారి మరమ్మతుకు వస్తే అదనంగా రూ.10 వేల వరకు ఖర్చు వస్తోందన్నారు.

-- నిజామాబాద్ జిల్లాలో ఉదయం 8, 9 గంటలకు మొదలై సాయంత్రం 5 గంటల వరకు త్రీఫేస్ కరెంట్ ఇస్తున్నారు. మధ్యమధ్యలో రెండు గంటల పాటు కోత పెడుతున్నారు.

-- ఉమ్మడి వరంగల్ జిల్లాలో వ్యవసాయ కరెంట్ ఉదయం 7.30 గంటలకు ఇస్తున్నారు. మధ్యమధ్యలో కోతలతో మొత్తం 8 గంటలపాటే సరఫరా చేస్తున్నట్లు రైతులు తెలిపారు.

# బోనకల్‌లో 'ప్రీ ప్రైమరీ' కలకలం: ఒకే పోస్టు.. ఇద్దరు అభ్యర్థులు!...

40 రోజుల డ్యూటీ తర్వాత రద్దు.. ప్రీ ప్రైమరీ నియామకాల్లో ఏం జరుగుతోంది..
త్రిసభ్య కమిటీ తీరుపై అనుమానాలు:
బోనకల్ నియామకాలపై సమగ్ర విచారణకు డిమాండ్!...
ప్రీ ప్రైమరీ బోధకుల నియామకాలు
నిబంధనల ప్రకారమే జరిగాయా?..
లేక అధికారుల నిర్ణయాల్లో లోపాలున్నాయా..
ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వ్యవహారం..
సమగ్ర విచారణకు డిమాండ్...

బోనకల్, సెప్టెంబర్ 12 తెలుగు జ్యోతి ప్రతినిధి;

బోనకల్ మండలంలో ప్రీ ప్రైమరీ బోధకుల నియామక వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఒకే పోస్టుకు ముందుగా ఓ మహిళకు నియామక ఉత్తర్వులు జారీ చేసి,అపాయింట్‌మెంట్ లెటర్ అందించి,ఆమెతో సుమారు 40 రోజుల పాటు విధులు నిర్వహింపజేసిన అనంతరం అదే పోస్టుకు మరో మహిళను ఎలా నియమించారన్న ప్రశ్నలు ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి.ఈ వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి రావడంతో మండల త్రిసభ్య కమిటీలో ఉన్న తాహసిల్దార్,ఎంపీడీవో,ఎంఈఓల స్థాయి అధికారుల తీరుపై పలువురు అభ్యర్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన ప్రీ ప్రైమరీ బోధకుల నియామకాలను చేపట్టిన సంగతి తెలిసిందే అది కూడా ఇంటర్మీడియట్ అర్హతతో పాటు సమానమైన కోర్సు అర్హత కలిగిన అభ్యర్థులను ఎంపిక చేసుకోవాల్సి ఉంది..అయితే బోనకల్ ప్రాథమిక పాఠశాలలో మాత్రం ఒకే పోస్టుకు సంబంధించి వరుసగా రెండు నిర్ణయాలు వెలువడటం తీవ్ర చర్చకు దారితీస్తుంది.మొదట బోనకల్ గ్రామానికి చెందిన ఓ అర్హత కలిగిన మహిళను ప్రీ ప్రైమరీ బోధకురాలిగా త్రిసభ్య కమిటీ సభ్యులు ఎంపిక చేసి నియామక ఉత్తర్వులు జారీ చేయడంతో ఆమె సుమారు 40 రోజుల పాటు విధులు నిర్వహించారు.అయితే ఆ తర్వాత అదే పోస్టుకు మరో మహిళను నియమించినట్లు విద్యాశాఖ అధికారి తెలిపినట్లు ఇతర అభ్యర్థులు పేర్కొంటున్నారు.దీంతో అసలు మొదటి నియామకం ఎందుకు జరిగింది? 40 రోజుల తర్వాత దానిని ఎందుకు మార్చాల్సి వచ్చింది? రెండో నియామకానికి ప్రాతిపదిక ఏమిటి? అనే ప్రశ్నలు ప్రస్తుతం తలెత్తుతున్నాయి.

**ఒకే పోస్టుకు రెండు నిర్ణయాలెలా? త్రిసభ్య కమిటీ సభ్యుల తీరుపై అనుమానాలు వ్యక్తం...**

నియామక ప్రక్రియలో అర్హత,మెరిట్, నిబంధనలు, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన బాధ్యత త్రి సభ్య కమిటీ లో గల అధికారులపై ఉంటుంది.ముఖ్యంగా విద్యార్హత పత్రాలను పరిశీలించి,అర్హతలు నిర్ధారించిన అనంతరం నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లయితే, వాటిని కొద్ది రోజులకే మార్చాల్సిన అవసరం ఎందుకు ఏర్పడిందో స్పష్టత ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొంది.
మొదటి అభ్యర్థి అర్హత కలిగిన వ్యక్తే అయితే ఆమె నియామకాన్ని ఎందుకు మార్చారు? అర్హతలో ఏదైనా లోపం ఉంటే, దానిని నియామకానికి ముందే ఎందుకు గుర్తించలేకపోయారు?రెండో అభ్యర్థిని ఏ ప్రాతిపదికన ఎంపిక చేశారు?ఎంపికలో మెరిట్‌కు ప్రాధాన్యం ఇచ్చారా?నిబంధనల ప్రకారమే నిర్ణయం తీసుకున్నారా? అనే ప్రశ్నలకు విద్యాశాఖ అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆశావహులు అంటున్నారు.

**40 రోజుల విధుల తర్వాత మార్పు ఎందుకు?**

ఒకసారి నియామక ఉత్తర్వులు జారీ చేసి,అభ్యర్థితో విధులు నిర్వహింపజేసిన తర్వాత అదే పోస్టుకు మరో వ్యక్తిని నియమించడం సాధారణ ప్రక్రియ కాదని పలువురు ఆశావహులు పేర్కొంటున్నారు. నియామకంలో మార్పు చేయడానికి ఏ నిబంధన ఆధారంగా నిర్ణయం తీసుకున్నారు ఎవరి ఆదేశాల మేరకు మార్పు జరిగింది? మొదటి నియామకాన్ని రద్దు చేసినట్లు అధికారికంగా ఏమైనా ఉత్తర్వులు జారీ చేశారా? అనే అంశాలను ఉన్నతాధికారులు పరిశీలించాలని వారు కోరుతున్నారు.
ఈ వ్యవహారంతో మొదట నియమితులైన మహిళకు ఉద్యోగ పరంగా నష్టం వాటిల్లిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.మరోవైపు ప్రస్తుతం నియమితులైన రెండో బోధకురాలి ఉద్యోగ భవిష్యత్తుపైనా అనిశ్చితి నెలకొనే పరిస్థితి ఉందని పలువురు అంటున్నారు.ఒకసారి నిర్ణయం మార్చిన పరిస్థితిలో భవిష్యత్తులో మళ్లీ నిర్ణయం మారదనే హామీ ఏమిటనే ప్రశ్న కూడా తలెత్తుతోంది.

**జిల్లా ఉన్నతాధికారులు జోక్యం తప్పనిసరి...**

బోనకల్ ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ బోధకురాలి నియామకానికి సంబంధించిన పూర్తి రికార్డులను జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు పరిశీలించాలని బాధితులతో పాటు పలువురు అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు.మొదటి నియామకానికి సంబంధించిన ఉత్తర్వులు, అపాయింట్‌మెంట్ లెటర్, అభ్యర్థుల విద్యార్హతలు,మెరిట్ వివరాలు,రెండో నియామకానికి సంబంధించిన ఉత్తర్వులు,నియామకం మార్చడానికి గల కారణాలను క్షుణ్ణంగా పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరుతున్నారు.
ఒకే పోస్టుకు ముందుగా ఒకరిని నియమించి.. 40 రోజుల తర్వాత మరొకరికి అవకాశం కల్పించిన వ్యవహారంలో అసలు కారణమేంటి? నిబంధనల ప్రకారమే నియామకాలు జరిగాయా? లేక అధికారుల నిర్ణయాల్లో లోపాలున్నాయా అన్నది ఉన్నతస్థాయి విచారణతో తేల్చాలని ఆశావహులు డిమాండ్ చేస్తున్నారు.నియామక ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు చోటుచేసుకున్నా అందుకు బాధ్యులపై చర్యలు తీసుకుని,అర్హత మరియు మెరిట్ ఆధారంగా న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

# బ్రిక్స్ కూటమి ఏ దేశానికి వ్యతిరేకం కాదు

బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు 2026ను భారత ప్రధాని నరేంద్ర మోదీ శనివారం అధికారికంగా ప్రారంభించారు. సందర్భంగా మోదీ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ సమస్యల పరిష్కారం దిశగా బాధ్యతలు తీసుకునేందుకు భారత్? సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. బ్రిక్స్ కూటమి ఏ దేశానికి వ్యతిరేకం కాదని ప్రధాని ఉద్ఘాటించారు. మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా గ్లోబల్ గవర్నెన్స్ మెరుగుపరచడానికి 10 సూత్రాలతో కూడిన ఒక సమగ్ర రోడ్‌మ్యాప్‌ను ప్రధాని మోదీ ప్రతిపాదించారు.
"మీ అందరికీ స్వాగతం పలకడం నాకు ఎంతో సంతోషాన్ని ఇస్తోంది. భారతదేశ బ్రిక్స్ అధ్యక్షత అనేది ప్రజల కేంద్రంగా, మానవత్వమే మొదటి ప్రాధాన్యత అనే విధానంపై ఆధారపడి ఉంది. స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత మా ప్రాధాన్యతలు. వీటితోపాటు బ్రిక్స్ సహకారాన్ని సామాన్య ప్రజలతో అనుసంధానించడంపై మేము ప్రత్యేకంగా దృష్టి సారించాం. ఈ దార్శనికతను దృష్టిలో ఉంచుకొని, 350 కిపైగా సమావేశాలు నిర్వహించాం. సుమారు 30 నగరాల్లో మీ బృందాలకు స్వాగతం పలికే అ వకాశం మాకు లభించింది. బ్రిక్స్ ఏర్పాటు చేసి రెండు దశాబ్దాలు పూర్తయ్యింది. ఇందులోని సభ్యదేశాల ప్రజలకు మనం భరోసా కల్పించాలి. పరస్పర సహకారంతో బ్రిక్స్ దేశాలు మరి అభివృద్ధి చెందాలి. ముఖ్యంగా అంతర్జాతీయ సమస్యలకు మనం పరిష్కారం చూపించాల్సి ఉంది. మనం వేసే ప్రతి అడుగులో మానవాభివృద్ధే కాలం కావాలి. అంతేకాదు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో కూడా సంస్కరణలు చేపట్టాలి. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఘర్షణలను పరిష్కారం చూపించాలి. ఇందుకోసం మనం ఉమ్మడి బాధ్యత తీసుకుందాం. అలాగే ఏఐ, సైబర్ స్పేస్?, బయోటెక్నాలజీ రంగాల్లో పరస్పరం సహకరించుకోవాలి. అంతేకాదు గ్లోబల్ సౌత్ దేశాలకు దిశానిర్దేశం చేయాలి' అని మోదీ అన్నారు.



**బ్రిక్స్ ఎవరికీ వ్యతిరేకం కాదు!**

"మనం బ్రిక్స్ 20వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఇదొక చారిత్రాత్మక మైలురాయి. మానవ జీవితంలో 20ఏళ్ల వయస్సు అనేది పరిణితి, బాధ్యతతో కూడిన ఒక కొత్త దశకు నాంది పలుకుతుంది. ఇది బాధ్యతలు, ఆకాంక్షలతో ముడిపడే, సామర్థ్యాలను కొత్త దిశను కనుగొనే దశ. నేడు బ్రిక్స్ కూడా సరిగ్గా ఇలాంటి పరిణితి చెందిన దశలోనే ఉంది. మనం ఒకరి దృక్పథాలను మరొకరం గౌరవించుకుంటూ, ఏకాభిప్రాయంతో ముందుకు సాగుతున్నాం. మన విధానం ఎవరికీ వ్యతిరేకం కాదు. అందరినీ కలుపుకుపోవడమే మన లక్ష్యం. ఇప్పుడు బ్రిక్స్? దేశాల ఐక్యతను, ఏకాభిప్రాయాన్ని ప్రపంచ వేదికపై స్పష్టమైన ఫలితాలుగా మార్చాల్సిన సమయం ఆసన్నమైంది."

**సంస్కరణలు చేపట్టాల్సిందే!**

రానున్న 20 ఏళ్ల కోసం ఒక సరికొత్త, ప్రతిష్ఠాత్మకమైన ఎజెండాను రూపొందించాలని ప్రధాని మోదీ బ్రిక్స్? దేశాలకు పిలుపునిచ్చారు. "బ్రిక్స్ అధ్యక్ష పదవి ఏటా మారుతున్నప్పటికీ, అది మన సంస్థాగత వేగానికి ఆటంకం కలగకూడదు. ఇందుకోసం మన ఒక ప్రత్యేకమైన పర్యవేక్షణ వ్యవస్థను (ట్రోయ్కా-ఒతీశీఅఝ ఖతీతీఝఅస్త్రవఎవత్) ఏర్పాటు చేయాలి. దీని వల్ల ఫలితాలను నిరంతరం పర్యవేక్షించడానికి వీలు కలుగుతుంది. అలాగే ప్రతి నిర్ణయానికి సంబంధించిన నోడల్ పాయింట్, కాలపరిమితి, పని ఎంత వరకు వచ్చిందో రికార్డు చేయడానికి ఒక సురక్షితమైన రిపోజిటరీ (డిజిటల్ స్టోరేజ్)ని ఏర్పాటు చేయాలి" అని మోదీ అన్నారు.

**బ్రిక్స్ మరింత బలోపేతం**

"బ్రిక్స్‌ను మరింత బలోపేతం చేయడంతోపాటు, ప్రపంచ సంస్కరణల కోసం మనం ఒక మార్గాన్ని కూడా సుగమం చేయాలి. ప్రస్తుత ప్రపంచ పాలనా విధానం (గ్లోబల్ గవర్నెన్స్) నిర్మాణం ఒక పిరమిడ్?లా ఉంది. అధికారం, నిర్ణయాధికారాలు కేవలం పైనున్న కొన్ని దేశాల చేతుల్లోనే కేంద్రీకృతమై ఉన్నాయి. కింది శ్రేణిలో ఉన్న దేశాలు ఆ నిర్ణయాల వల్ల ప్రభావితమవుతున్నప్పటికీ, వాటిని మార్చగల శక్తి వాటికి లేదు. అందుకే ఈ పద్ధతి మారాలి. ఇందుకోసం సంస్కరణలు చేపట్టాలని" మోదీ పేర్కొన్నారు.

**ఉమ్మడి ప్రకటన**

కాగా, ఈ రోజు బ్రిక్స్ దేశాలన్నీ కలిసి ఒక ఉమ్మడి ప్రకటన చేయనున్నాయి. శనివారం జరిగిన సుదీర్ఘమైన చర్చల తర్వాత బ్రిక్స్ దేశాలు ఓ ఏకాభిప్రాయానికి వచ్చాయి. పలు వివాదాస్పద అంశాలపై భేదాభిప్రాయాలు వ్యక్తమయినప్పటికీ, భారత్? నిరంతర చర్చలు, సంప్రదింపుల ద్వారా సభ్య దేశాల మధ్య ఏకాభిప్రాయాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించింది. ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈ మధ్య ప్రాంతీయ, భౌగోళిక, రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ, వారంతా ఒకే వేదికపైకి వచ్చి ఈ ఉమ్మడి ప్రకటనకు అంగీకరించేలా చేయడంలో భారత్ విజయం సాధించింది.

# రాజీ మార్గమే సత్వర న్యాయానికి మార్గం.!

జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం

**వికారాబాద్** : వికారాబాద్ జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని శనివారం వికారాబాద్ కోర్టు ప్రాంగణంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ జడ్జి లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్ హాజరయ్యారు. జిల్లా పోలీస్ శాఖ తరఫున అదనపు ఎస్పీ రాజేష్ మీనా పాల్గొని, లోక్ అదాలత్ నిర్వహణకు పోలీస్ శాఖ తరఫున పూర్తి సహకారం అందించారు. ఈ సందర్భంగా న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను పరస్పర అంగీకారం, రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ చక్కటి వేదిక అని అధికారులు తెలిపారు. దీని ద్వారా కక్షిదారులకు సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు సత్వర న్యాయం లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి పి. ప్రదీప్ నాయక్, జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి ఏ. రాధిక, సీనియర్ సివిల్ జడ్జి ఎం. వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్. శాంతిలత, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్. వైష్ణవి, జిల్లా సంక్షేమ అధికారి కె. కాంతారావు, డీఎల్ఎస్ఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బ్రిక్స్‌లో భారత్ దౌత్య బలం చూపించాలి

బ్రిక్స్ వేదికగా భారత్ తన దౌత్య బలాన్ని మరోసారి చాటుకోవాలని కాంగ్రెస్ కోరింది. ప్రపంచ దేశాల్లో ముఖ్యంగా గ్లోబల్ సౌత్ దేశాల్లో భారత్‌పై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొంది. బ్రిక్స్ సదస్సు ప్రారంభమైన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పలు సూచనలు చేసింది. సంక్షోభ సమయాల్లో భారత్ నమ్మకమైన, నిర్మాణాత్మక భాగస్వామిగా నిలవాలని కాంగ్రెస్ విదేశీ వ్యవహారాల విభాగం చీఫ్ సల్మాన్ ఖుర్షీద్ అన్నారు. భారత్ గతంలో అంతర్జాతీయ వ్యవహారాల్లో ప్రత్యేకమైన దౌత్య స్థానం కలిగి ఉండేదని కాంగ్రెస్ పేర్కొంది. ఇప్పుడు ఆ స్థానం, దౌత్యపరమైన ప్రభావాన్ని తిరిగి సాధించేందుకు ప్రభుత్వం ప్రయత్నించాలని సూచించింది. గ్లోబల్ సౌత్‌కు భారత్ గొంతుకగా ఉంటుందని చెప్పడం మాత్రమే కాకుండా అందుకు తగ్గట్టుగా చర్యలు కూడా ఉండాలని ఖుర్షీద్ అన్నారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో బ్రిక్స్ సభ్య దేశాల మధ్య విభేదాలు కనిపిస్తున్నాయని కాంగ్రెస్ తెలిపింది. ముఖ్యంగా బ్రిక్స్ సభ్య దేశమైన ఇరాన్‌పై జరిగిన దాడుల విషయంలో భారత్ వైఖరిపై కొన్ని వర్గాల్లో అనుమానాలు ఉన్నాయని పేర్కొంది. ఆ అనుమానాలను నివృత్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరింది. పశ్చిమాసియా యుద్ధంలో భారత్ దౌత్యపరమైన పాత్ర పరిమితంగా ఉందని విమర్శించింది. బ్రిక్స్ దేశాల మధ్య ఏకాభిప్రాయం తీసుకురావడంలో కూడా ప్రభుత్వం తగినంత ప్రయత్నం చేయలేదని ఆరోపించింది. అదే సమయంలో దౌత్యపరమైన ఒత్తిళ్లను ఎదుర్కొన్న బ్రిక్స్ వ్యవస్థాపక సభ్య దేశం దక్షిణాఫ్రికాకు భారత్ నుంచి మరింత మద్దతు ఉండాల్సిందని పేర్కొంది.

**బ్లాక్ రాజకీయాలకు దూరంగా!**

ప్రస్తుత బ్రిక్స్ సదస్సును భారత్ దౌత్య నైపుణ్యాన్ని చూపించేందుకు ఉపయోగించుకోవాలని కాంగ్రెస్ సూచించింది. సభ్య దేశాల మధ్య ఐక్యత పెంచాలి కానీ బ్రిక్స్‌ను మరో అంతర్జాతీయ బ్లాక్‌గా మార్చే రాజకీయాలకు దూరంగా ఉండాలని పేర్కొంది. ప్రపంచ వ్యవస్థలో విభేదాలు పెరుగుతున్న సమయంలో బ్రిక్స్ దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని కాంగ్రెస్ కోరింది. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య వాణిజ్యం, ఆర్థిక సహకారం, సరఫరా వ్యవస్థలు, అనుసంధానం వంటి అంశాల్లో భారత్ ముందుండాలని సూచించింది. భారత్ తన ప్రయోజనాలను బలంగా ముందుకు తీసుకెళ్లడంతో పాటు న్యాయమైన ప్రపంచ వ్యవస్థ కోసం పనిచేసే దేశాలకు నమ్మకమైన భాగస్వామిగా ఉండాలని కాంగ్రెస్ తెలిపింది. గ్లోబల్ సౌత్, గ్లోబల్ నార్త్ మధ్య భారత్ ఒక విశ్వసనీయమైన వారధిగా వ్యవహరించాలని పేర్కొంది. బ్రిక్స్ దేశాలు ప్రపంచ వస్తు వాణిజ్యంలో 19.6 శాతం వాటా కలిగి ఉన్నాయని ఖుర్షీద్ తెలిపారు. అయితే బ్రిక్స్ దేశాలతో భారత్ వాణిజ్య సంబంధాలు సమతూకంగా లేవని అన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలను భారత్ ఉపయోగించుకోవాలని సూచించారు. భారత వస్తువులు, సేవలకు మరింత మార్కెట్ అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ కోరింది. ఇతర దేశాల్లో భారత కంపెనీలు ఎదుర్కొంటున్న వాణిజ్య అడ్డంకులను తగ్గించాలని పేర్కొంది. అదే సమయంలో భారత సంస్థలకు పోటీ చేసేందుకు న్యాయమైన, స్పష్టమైన అవకాశాలు కల్పించాలని సూచించింది. బ్రిక్స్ పే వ్యవస్థపై జరుగుతున్న ప్రయత్నాలను కాంగ్రెస్ స్వాగతించింది. సరఫరా వ్యవస్థలు, అనుసంధానంపై కూడా సభ్య దేశాల మధ్య ఒప్పందాలు కుదరాలని కోరింది. 2014లో ఏర్పాటు చేసిన కాంటింజెంట్ రిజర్వ్ అరేంజ్‌మెంట్‌ను మరింత సమర్థంగా అమలు చేయాలని సూచించింది. ఇందులో భారత్ 18 బిలియన్ డాలర్ల నిధులకు హామీ ఇచ్చిందని ఖుర్షీద్ గుర్తు చేశారు.

**ఐరాసలో శాశ్వత సభ్యత్వం**

భారత్ దీర్ఘకాలంగా కోరుతున్న ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వానికి బ్రిక్స్ దేశాల మద్దతు పొందేందుకు ప్రయత్నించాలని కాంగ్రెస్ తెలిపింది. 2021లో భారత్ బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన సమయంలో తీసుకున్న నిర్ణయాల ముందుకు వెళ్లేలా చూడాలని కోరింది. అంతేకాదు బ్రిక్స్ సదస్సులో ఏం చర్చించారు? ఏ నిర్ణయాలు తీసుకున్నారు? అనే విషయాలను దేశ ప్రజలకు వివరించేందుకు ప్రధాని మోదీ ప్రెస్‌మీట్ నిర్వహించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. గతంలో జవహర్‌లాల్ నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు భారత్ అంతర్జాతీయ వ్యవహారాల్లో స్వతంత్ర వైఖరితో వ్యవహరించిందని కాంగ్రెస్ పేర్కొంది. పశ్చిమాసియా, దక్షిణాఫ్రికాలో వర్ణవివక్ష వ్యతిరేక పోరాటం, వలస పాలనకు వ్యతిరేకంగా భారత్ తీసుకున్న వైఖరిని ఇందుకు ఉదాహరణలుగా చూపింది. భారత్ తన జాతీయ ప్రయోజనాలను కాపాడుకుంటూనే, ప్రపంచ వేదికపై నైతిక నాయకత్వం, వ్యూహాత్మక స్పష్టతను చూపించాల్సిన సమయం ఇదేనని కాంగ్రెస్ పేర్కొంది. బ్రిక్స్‌ను భద్రత, ఆర్థికాభివృద్ధి, సమానత్వం కోసం మరింత ప్రభావవంతమైన వేదికగా మార్చేందుకు భారత్ కీలక పాత్ర పోషించాలని కోరింది

## ముంబయి ఉగ్రదాడుల సూత్రధారిపై మళ్లీ నాన్ బెయిలబుల్ వారెంట్



ముంబయి ఉగ్రదాడుల సూత్రధారి, లష్కరే తోయిబా వ్యవస్థాపకుడు హఫీజ్ సయీద్‌పై మరోసారి నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయింది. భారత్‌లో మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదుల్లో ఒకడిగా ఉన్న హఫీజ్ సయీద్ ప్రస్తుతం పాకిస్థాన్‌లోనే ఉన్నాడని జాతీయ దర్యాప్తు సంస్థ జమ్మూలోని ప్రత్యేక కోర్టుకు తెలిపింది. కశ్మీర్ లోయలో పనిచేస్తున్న ఉగ్రవాదులకు ఆయుధాలు, డబ్బు, ఆదేశాలు అందిస్తున్నాడని ఆరోపించింది.
హఫీజ్ సయీద్‌పై రెండు నెలల వ్యవధిలోనే జమ్మూలోని ప్రత్యేక చీ×ూ కోర్టు రెండోసారి నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయడం ఇప్పుడు ప్రాధాన్యం సంతరించుకుంది. సెప్టెంబర్ 8న ఆ కేసును విచారించిన ప్రత్యేక న్యాయమూర్తి ప్రేమ్ సాగర్, దర్యాప్తులో హఫీజ్ సయీద్ ప్రమేయం బయటపడిందని, అతడు ఉగ్రవాద కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు ఆరోపణలు ఉన్నాయని పేర్కొంటూ వారెంట్ జారీ చేశారు.

**కేసు అసలు ఎలా బయటపడిందంటే?**

ఈ ఏడాది ప్రారంభంలో శ్రీనగర్ శివార్లలోని పాండచ్ ప్రాంతంలో తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో మహమ్మద్ నఖీబ్ భట్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద చైనాలో తయారైన ఓ గ్రెనేడ్‌తో పాటు 15 లైవ్ రౌండ్లు లభించాయి. దీంతో బట్‌పొరాకు చెందిన మహమ్మద్ నఖీబ్ భట్‌పై కేసు నమోదు చేశారు. జకూరా పోలీస్ స్టేషన్‌లో అతడిపై చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం ఆయుధాల చట్టం, పేలుడు పదార్థాల చట్టం కింద కేసులు నమోదయ్యాయి. ఈ కేసుపై దర్యాప్తు ముందుకు సాగుతున్న కొద్దీ కశ్మీర్‌లో పనిచేస్తున్న ఓ పెద్ద ఉగ్ర నెట్‌వర్క్ వెలుగులోకి వచ్చింది. దర్యాప్తులో లష్కరే తోయిబాతో పాటు దాని అనుబంధ సంస్థగా పేర్కొంటున్న ది రెసిస్టెన్స్ ఫ్రంట్ తో సంబంధాలున్న పలువురిని అరెస్టు చేశారు. వీరిలో ఇద్దరు పాకిస్థాన్‌కు చెందిన వ్యక్తులు కూడా ఉన్నారు.

**హఫీజ్ సయీద్ పేరు ఎలా వచ్చింది?**

ఈ దర్యాప్తులోనే హఫీజ్ సయీద్ పేరు బయటకు వచ్చిందని చీ×ూ కోర్టుకు తెలిపింది. నిషేధిత ఉగ్ర సంస్థ లష్కరే తోయిబాకు హఫీజ్ సయీద్ అమీర్, చీఫ్, ఫౌండర్?గా వ్యవహరిస్తున్నాడని దర్యాప్తు సంస్థ పేర్కొంది. అరెస్టయిన పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాదులకు అతడితో సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తులో తేలిందని తెలిపింది. కశ్మీర్ లోయలో పనిచేస్తున్న ఉగ్రవాదులకు హఫీజ్ సయీద్ పాకిస్థాన్ నుంచి సహాయం అందిస్తున్నాడని చీ×ూ ఆరోపించింది.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223